విశాఖపట్టణం
ఆదివారం 30 ఆగస్టు 2026

For a pure tomorrow..

జయజయహే

epaper.jayajayahey.com సంపుటి: 9 సంచిక: 218 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## జగన్‌కు నమ్మకద్రోహిని కాదు


ఆ ఆలోచనే ఉంటే అప్రూవర్‌గా మారే వాడిని

సజ్జల వలె కాంగ్రెస్ తో సంధి లేదు

వైసీపీలో జగన్ నెంబర్ 2.. సజ్జల నెంబర్ 1

త్వరలో కొత్త రాజకీయ పార్టీ పెడుతున్నా

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి బహిరంగ లేఖ



2

# సంజీవనితో ఆరోగ్య విప్లవం

రూ.250 కోట్లతో గిరిజన ఆరోగ్య మిషన్

ఆదివాసీల అభివృద్ధికి ఐదు సూత్రాలు అమలు

ఏకగ్రీవాలపై అధికారంలో ఒక మాట...ఇప్పుడొక మాట

31న వెలిగొండకు కృష్ణాజలాలు

సెప్టెంబర్ 2న అనకాపల్లికి గోదావరి జలాలు

అరకు నియోజకర్గం గన్నెలలో సీఎం చంద్రబాబు






(అరకు - జయజయహే)

మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వైద్యం కోసం కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన అవసరం లేకుండా వైద్యం వారి దగ్గరకు రావాలన్న దే ప్రజా ప్రభుత్వం సంకల్పం అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికీ నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యమని వ్యక్తిగత డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందించేలా చేపట్టిన సంజీవని తో ప్రతీ ఒక్కరి ఆరోగ్యాన్ని సంరక్షిస్తామని సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టును త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అరకు లోయ నియోజకవర్గం గన్నెలిలో సంజీవని ప్రాజెక్టు అమలు తీరును ముఖ్యమంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా వేదిక వద్ద ముఖ్యమంత్రి ప్రసంగించారు. గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబ జీవన ప్రమాణాలు మెరుగుపడాలని, అదే నిజమైన అభివృద్ధి అని చంద్రబాబు అన్నారు. గిరిజన ప్రాంతాలకు మెరుగైన వైద్య సదుపాయాల కోసం రూ.250 కోట్లతో ట్రైబల్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంప్లీషన్ మిషన్ తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. సికిల్‌సెల్, తలసేమియా బాధితులకు నెలకు రూ.10 వేల పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. త్వరలో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో తక్కువ ధరకే మందులు అందించే జన ఔషధి కేంద్రాలు ప్రారంభిస్తామని చెప్పారు. అల్లూరి జిల్లాలో సంజీవని కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. గతంలోనే అల్లూరి సీతారామరాజు గిరిజనులకు ఆయుర్వేద వైద్యాన్ని అందించారని గుర్తుచేశారు. అలాంటి మహనీయుడిని నిత్యం స్మరించుకునేందుకు కొత్తగా నిర్మించిన ఎయిర్‌పోర్టుకు ఆయన పేరు పెట్టామని చెప్పారు. ధింసా ..మిగతా 2లో



## రేషన్ తీసుకోకుంటే ఖాతాలోకి డబ్బులు

సీడీబీసీ అమలుకు కసరత్తు

విశాఖలో ప్రయోగాత్మక ప్రాజెక్టు

తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి

(అమరావతి - జయజయహే)

రేషన్ కార్డు లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం మరో ఊరట కలిగించే నిర్ణయం తీసుకుంటోంది. రేషన్ తీసుకోకపోతే మిగిలిన కోటాను లెక్కించి లబ్దిదారులకు నగదు అందించనున్నారు. రేషన్ సరుకుల్లో జరుగుతున్న అక్రమాలు, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే గుజరాత్‌లో ఈ విధానాన్ని అమలు చేస్తోండగా.. ఇటీవల రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అధికారులు అక్కడ పర్యటించారు. అక్కడ అమలవుతున్న విధానాన్ని క్షుణ్నంగా పరిశీలించారు. ప్రస్తుతం గుజరాత్‌లో పైలట్ ప్రాజెక్టుగా సీబీడీసీ విధానం అమలు చేస్తుండగా.. అక్కడ విజయవంతంగా నడుస్తుండటంతో ఏపీలో కూడా అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. రేషన్ కార్డు ఉన్న వారికి కూపన్లు అందిస్తారు. ఈ కూపన్లను ..మిగతా 2లో

# ఇకపై రెడ్ లేబుల్ వార్నింగ్..!

చిప్స్, బిస్కెట్లపై రెడ్ లేబుల్ వార్నింగ్

హై షుగర్.. హై సాల్ట్ ఇక దాచలేరు లేబుల్స్ కూడా

కూల్ డ్రింక్ నుంచి చిప్స్ వరకు రెడ్ మార్క్

ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ కీలక ప్రతిపాదనలు

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

ఇకపై చిప్స్ ప్యాకెట్ తీసుకున్నా? బిస్కెట్ ప్యాకెట్ చూసినా కూల్ డ్రింక్ బాటిల్ కొనబోతున్నా? సరే ఏది కొన్నా ఫ్రంట్ సైడ్ మీకో రెడ్ లేబుల్ ఫ్లాగ్ కనిపించనుంది. హై షుగర్, సాల్ట్, ఫ్యాట్ ఉన్న ప్యాకేజ్డ్ ఫుడ్స్‌ను ఈజీగా గుర్తించేలా కొత్త లేబులింగ్ విధానాన్ని తీసుకురావాలనిఎఫ్ ఎస్ ఎస్ ఏఐ ప్రతిపాదించింది. ఈ అంశంపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ..మిగతా 2లో




## మున్సిపల్ చట్టాల సవరణ

గవర్నర్ ఆమోద ముద్ర

ఇకపై ఒకరే డిప్యూటీ మేయర్

13 జిల్లా పరిషత్ ల స్థానంలో 28 జెడ్పీలకు పెంపు

పాలనా వ్యవస్థలో సరికొత్త అధ్యాయం

(అమరావతి - జయజయహే)



మున్సిపల్ పాలన, పంచాయతీరాజ్ వ్యవస్థలకు సంబంధించి ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ప్రత్యక్ష ఎన్నికలకు సంబంధించిన ఏపీ మున్సిపల్ లా సవరణ చట్టంతో పాటు పంచాయతీరాజ్ సవరణలకు రాష్ట్ర గవర్నర్ అధికారికంగా ఆమోదం తెలిపారు. ఈ ఆమోదంతో రాష్ట్రంలోని స్థానిక సంస్థల నిర్మాణంలోనూ, పాలనా వ్యవహారాల్లోనూ పలు కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. సవరించిన మున్సిపల్ చట్టం ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్లలో ..మిగతా 2లో



## వారంలో లబ్ధిదారుల జాబితా..?

పీఎం ఆవాస్ యోజన ఇళ్లపై త్వరలోనే ప్రకటన

నాలుగు లక్షలు ఇళ్ల మంజూరు

జిల్లాల వారీగా కేటాయింపు

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

పేదలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథం కింద రాష్ట్రంలోని ప్రజలకు ఇళ్లు మంజూరు చేయడంపై కీలక ప్రకటన చేసింది. ఈ పథకం కింద ఇళ్ల కోసం లక్షలాది మంది దరఖాస్తు చేసుకోగా.. ఇప్పటివరకు ఇంకా కేటాయించలేదు. దీంతో ఇళ్లు ఎప్పుడెప్పుడు మంజూరు అవుతాయా అని ఎదురుచూస్తున్నారు. అయితే ఇప్పుడు ఇళ్ల మంజూరుపై కేంద్రం నుంచి క్లారిటీ వచ్చింది. వారం నుంచి 10 రోజుల్లో ఇళ్లను కేటాయించనుందని తెలుస్తోంది. రాష్ట్రానికి కొత్తగా 4 లక్షల ఇళ్లను మంజూరు ..మిగతా 2లో

## డబుల్ ఇంజిన్ కాదు.. డబుల్ రేట్ల సర్కార్

ధరలు తగ్గించలేక చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్

జగనన్న హయాంలోనే సబ్సిడీపై నిత్యావసర వస్తువుల పంపిణీ

ధరల స్థిరీకరణ నిధిని పునరుద్ధరించాలి

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి డిమాండ్




(విశాఖపట్నం - జయజయహే)

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని వెన్నుపోటు కూటమి ప్రభుత్వం ద్రవ్యోల్బణాన్ని పెంచేసి, నిత్యవసరాల ధరలతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తోందని వైఎస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విశాఖపట్నంలోని పార్టీ సిటీ కార్యాలయంలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుది 'విజనరీ పాలన' కాదని, ప్రజల నడ్డి విరిచే 'బాదుడే బాదుడు పాలన' ..మిగతా 2లో

## వైద్యవిద్య ఫీజుల పెంపు

10 నుంచి 15 శాతం పెరుగుదల

మెడికోలకు ప్రభుత్వం షాక్



2

## కుటుంబం ఆత్మహత్య

భార్య, పిల్లలకు విషం ఇచ్చి భర్త ఉరి

చింతల అగ్రహారం కాలనీలో దారుణం

కుటుంబ కలహాలా..? ఆర్థిక సమస్యలా అని ఆరా

దర్యాప్తు చేస్తున్న పోలీసులు



3

# సంజీవనితో ఆరోగ్య విప్లవం

మొదటి పేజీ తరువాయి...

నృత్యంతో గిరిజన బిడ్డలు గిన్నీస్ వరల్డ్ రికార్డు సృష్టించడం అభినందనీయమన్నారు. యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కనెక్టివిటీ పెంచేందుకు సెల్ టవర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.



**డ్రోన్లతో అత్యవసర ఔషధాలు, వ్యాక్సీన్లు తరలింపు**

ఏజెన్సీ ప్రాంతాల నుంచి రోగుల రక్త నమూనాలను డ్రోన్ల ద్వారా పెద్ద ఆసుపత్రులకు తరలించి పరీక్షలు నిర్వహించి చికిత్స అందించేలా చర్యలు చేపట్టామని సీఎం తెలిపారు. తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా గర్భిణులకు సేవలందిస్తున్నామని, 104 వాహనాల ద్వారా సంచార వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఇంటి వద్దే 41 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే కుప్పం నియోజకవర్గం, చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టును అమలు చేస్తున్నామని, ఇది రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనూ గేమ్ చేంజర్‌గా మారుతుందని అన్నారు. అత్యవసర వైద్య సేవల కోసం అల్లూరి జిల్లాలో 150 వాహనాలతో ఎమర్జెన్సీ లైఫ్‌లైన్ నెట్‌వర్క్ ఉందని చెప్పారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐదు సూత్రాలతో ప్రణాళికలు రూపొందించామని చంద్రబాబు తెలిపారు. 'అడవి తల్లి బాట' పేరుతో రూ.1,000 కోట్లతో 905 కిలోమీటర్ల రహదారులు నిర్మించామని చెప్పారు. 1.60 లక్షల ఇళ్లకు కుళాయి ద్వారా నీరు అందించడంతో పాటు సోలార్ రూఫ్‌టాప్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి పెంచేందుకు అరకు కాఫీని మరో లక్ష ఎకరాల్లో సాగు చేసేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అరకు ప్రాంతానికి పర్యాటకుల సంఖ్య పెరిగిందని, హోమ్‌స్టేల ద్వారా ఆతిథ్యం అందిస్తే గిరిజన కుటుంబాలకు ఆదాయం వస్తుందని చెప్పారు. పరిశ్రమల్లో గిరిజన యువతకు ఉద్యోగాలు దక్కేలా నైపుణ్యాభివృద్ధి కల్పిస్తామని తెలిపారు. వచ్చే మూడేళ్లలో లక్ష మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఆలోచన అన్నారు.

**జీఓ నెంబర్ 3కు ప్రత్యామ్నాయం**

గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలన్నీ స్థానికులకే దక్కేలా జీఓ నంబర్ 3ను తమ ప్రభుత్వమే తీసుకొచ్చిందని సీఎం అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో సుప్రీంకోర్టు దాన్ని రద్దు చేసిందని ఆరోపించారు. అందరికీ ఆమోదయోగ్యమైన ప్రత్యామ్నాయాన్ని త్వరలో తీసుకొస్తామని తెలిపారు. గిరిజన బిడ్డలు దేశంలోని అత్యుత్తమ విద్యాసంస్థల్లో చదవాలన్న ఉద్దేశంతో ఐఐటీ మద్రాస్‌తో ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. ఐఐటీ, నీట్ వంటి పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందిస్తున్నామని తెలిపారు. గిరిజన రైతులు తమ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్ కు తరలించేలా చేయూత అందించటమే ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్‌లో గిరిజన ప్రాంతాల ప్రజలు ముందున్నారని, పిల్లలే మన సంపద అనే సిద్ధాంతాన్ని వారు ఆచరిస్తుండటం గర్వకారణమన్నారు. 2014లో విశాఖ జిల్లాలో ఏర్పాటు చేసిన మెడ్‌టెక్ జోన్ ఇప్పుడు ప్రపంచ స్థాయి వైద్య పరికరాలను తయారు చేస్తోందని చంద్రబాబు తెలిపారు. కరోనా సమయంలో పెద్దఎత్తున వైద్య పరికరాలు అందించిందన్నారు. మెడ్‌టెక్ జోన్ ఉత్పత్తులు అల్లూరి సీతారామరాజు ఎయిర్‌పోర్టు ద్వారా ప్రపంచానికి ఎగుమతి అవుతాయని చెప్పారు. సెప్టెంబరు 2న పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకొస్తున్నామని సీఎం తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే డీఎస్సీ ద్వారా పెద్దఎత్తున ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. తొలి సంతకంతో 16 వేల ఉద్యోగాలు ఇస్తే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఆ పార్టీతో చేతులు కలిపిన ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు జైలు పాలయ్యారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపైనా పూటకో మాట ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని సీఎం ఎద్దేవా చేశారు. గతంలో ఏకగ్రీవమని ఇప్పుడు ఎక్కడా కాకూడదనటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, గుమ్మిడి సంధ్యారాణి స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు





# జగన్‌కు నమ్మకద్రోహిని కాదు

**ఆ ఆలోచనే ఉంటే అప్రూవర్ గా మారే వాడిని**

**సజ్జల వలె కాంగ్రెస్ తో సంధి లేదు**

**వైసీపీలో జగన్ నెంబర్ 2.. సజ్జల నెంబర్ 1**

**త్వరలో కొత్త రాజకీయ పార్టీ పెడుతున్నా**

**మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి బహిరంగ లేఖ**

(హైదరాబాద్ - జయజయహే)

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విబేధాలు, అధికార సమీకరణాలపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి బహిరంగ లేఖ రాశారు. పార్టీలో సజ్జల రామకృష్ణారెడ్డి కోటరీ వల్ల తనకు జరిగిన అవమానాలు, పార్టీ వీడటానికి గల కారణాలను ఆయన ఐదు పేజీల లేఖలో సమగ్రంగా వెల్లడించారు. సోషల్ మీడియాలో తనపై "నమ్మకద్రోహి" అని వైసీపీ కోటరీ చేస్తున్న దుష్ప్రచారానికి ఈ లేఖ ద్వారా కౌంటర్ ఇచ్చారు. "నేను నమ్మకద్రోహినే అయితే ఆనాడే సజ్జల మాదిరిగా కాంగ్రెస్‌తో సంధి చేసుకుని, సీబీఐ, ఈడీ ఛార్జ్‌షీట్లలో నా పేరు లేకుండా చేసుకునేవాడిని" అని విజయసాయిరెడ్డి తన లేఖలో వ్యాఖ్యానించారు. జగన్‌కు అత్యంత నమ్మకస్తుడిగా ఉన్నందుకే ఆయనతో పాటు ప్రతి ఛార్జ్‌షీట్‌లో తనను ఎ-2గా చేర్చారని గుర్తుచేశారు. వైఎస్ జగన్ 16 నెలలు జైల్లో ఉంటే, తాను కూడా 15 నెలలు జైలు జీవితం గడిపానని, నమ్మకద్రోహం చేసే మనస్తత్వమే ఉంటే ఆనాడే అప్రూవర్‌గా మారేవాడినని స్పష్టం చేశారు. 2024 ఎన్నికల తర్వాత కూడా తనకు ఎలాంటి సంబంధం లేని లిక్కర్ స్కామ్‌లో ఏ-5గా, కాకినాడ సీపోర్టు కేసులో ఏ-2గా తన పేరును చేర్చారని విజయసాయిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో "సకల శాఖ మంత్రి" పేరు మాత్రం ఏ ఛార్జ్‌షీట్‌లోనూ లేకపోవడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డికి తెలియకుండా వెన్నుపోటు పొడుస్తూ, కేసులు లేకుండా ఎలా బయటపడాలో అక్కడ ఉన్న కోటరీ నాయకుడికి బాగా తెలుసని ధ్వజమెత్తారు. వైసీపీలో ప్రస్తుత పరిస్థితులను విశ్లేషిస్తూ, "ఇప్పుడు ఆ పార్టీలో నంబర్-2 జగన్ అయితే, నంబర్-1 సకల శాఖల మంత్రి సజ్జల" అని తీవ్రంగా వ్యాఖ్యానించారు. 2019 విజయాల తర్వాత సజ్జల రాజ్యాంగేతర శక్తిగా మారి, మంత్రులు, ఎమ్మెల్యేలకు కూడా జగన్ అపాయింట్‌మెంట్ దక్కకుండా గోడ కట్టారని ఆరోపించారు. 2022 మంగళగిరి ప్లీనరీలో సకల శాఖ మంత్రి తనపై భౌతికంగా దాడి చేసినా జగన్ ప్రేక్షకపాత్ర వహించారని, ఆ తర్వాత వరుసగా రీజినల్ కోఆర్డినేటర్, జిల్లా ఇన్చార్జ్, అనుబంధ సంఘాల ఇన్చార్జ్ బాధ్యతల నుంచి తనను తప్పించి అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. తన ఆత్మగౌరవాన్ని చంపుకుని సజ్జల కింద పనిచేయడం ఇష్టం లేకనే నాలుగేళ్ల రాజ్యసభ పదవీ కాలాన్ని, పార్టీని వదులుకున్నానని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. తాను ఎప్పటికీ జగన్‌కు నమ్మకద్రోహం చేయలేదని... చేయబోనని స్పష్టం చేస్తూ, త్వరలోనే కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు సూచనప్రాయంగా వెల్లడించారు.

# రేషన్ తీసుకోకుంటే ఖాతాలోకి డబ్బులు

మొదటి పేజీ తరువాయి...

డీలర్లకు ఇచ్చి మీ కోటా ప్రకారం బియ్యం తీసుకోవచ్చు. ఒకవేళ మీరు బియ్యం తీసుకోని పక్షంలో మీ కోటాను లెక్కించి మీ అకౌంట్లో నగదు జమ చేస్తారు. సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ ద్వారా వీటిని నేరుగా లబ్దిదారుడి బ్యాంక్ అకౌంట్లో జమ చేస్తారు. రేషన్ బియ్యంను నగదు రూపంలో బదిలీ చేయడమే ఈ విధాన లక్ష్యం. తొలుత ఏపీలోని విశాఖపట్నంలో నగదు బదిలీ కార్యక్రమాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. త్వరలోనే ఈ విధానం ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. విశాఖపట్నంలో వచ్చే ఫీడ్ బ్యాక్‌ను బట్టి దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా దీనిని అమలు చేయనున్నారు. త్వరలో దీనిపై ఒక స్పష్టత రానుందని తెలుస్తోంది. సీడీబీసీ అనగా సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ అని అర్థం. ఈ విధానంలో లబ్దిదారుడి అకౌంట్లో నగదు జమ చేస్తారు.

**త్వరలోనే విధివిధానాలు..**

త్వరలోనే ఈ కార్యక్రమం అమలు గురించి ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని తెలుస్తోంది. రేషన్ షాపులకు వెళ్లి చాలామంది లబ్దిదారులు బియ్యం తీసుకోవడం లేదు. దీంతో మిగిలిపోయిన బియ్యం బ్లాక్ మార్కెట్‌కు వెళుతుంది. కొంతమంది రేషన్ బియ్యం తీసుకుని తిరిగి డీలర్‌కే అమ్ముతున్నారు. ఇక కొంతమంది వీటిని సేకరించి పాలిష్ చేసిన అనంతరం విదేశాలకు తరలించి ఎక్కువ ధరకు విక్రయించుకుంటున్నారు. దీంతో రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా సీబీడీసీ విధానం అమలు చేయాలని చూస్తోంది. ఈ విధానం వల్ల అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని భావిస్తోంది. త్వరలో ఈ విధానం అమలుకు సంబంధించి విధివిధానాలను ప్రభుత్వం జారీ చేయనుంది. ఇది అమల్లోకి వస్తే బియ్యం బదులు డబ్బులు తీసుకోవచ్చన్నమాట.

# డబుల్ ఇంజిన్ కాదు.. డబుల్ రేట్ల సర్కార్

మొదటి పేజీ తరువాయి...

అని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి చంద్రబాబు 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. చంద్రబాబు నాయుడు జీడీపీలో రాష్ట్రాన్ని నంబర్ వన్ స్థానంలో ఉంచుతామని చెబుతున్నారని, కానీ ప్రజల దృష్టిలో జీడీపీ అంటే గ్యాస్ (జీ), డీజిల్ (డీ), పెట్రోల్ (పీ) రేట్లను పెంచడంలో రాష్ట్రాన్ని నంబర్ వన్ చేశారని ఎద్దేవా చేశారు. మెడికల్, ఎడ్యుకేషన్ మాఫియాతో ప్రభుత్వం కుమ్మక్కైందని, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలు విడుదల చేయకపోవడంతో ప్రజలు అప్పుల పాలవుతున్నారని ఆరోపించారు. గిరిజనుల సంక్షేమం కోసం గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా వైఎస్ జగన్ గారు కృషి చేశారని, కానీ చంద్రబాబు అరకు పర్యటనకు వెళ్లి వైఎస్సార్సీపీ పథకాలకు స్టిక్కర్లు వేసుకుని 'క్రెడిట్ చోరీ'కి పాల్పడ్డారని ధ్వజమెత్తారు.

వెన్నుపోటు కూటమి పాలనలో కూరగాయలు, నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్, వంట నూనెల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. సామాన్యులు ఏమీ కొనలేక, తినలేక బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి కుటుంబాలు ఇబ్బందులు పడుతుంటే, ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఒడిశా, కేరళ కంటే మన రాష్ట్రంలోనే పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువగా ఉన్నాయి. రాష్ట్రంలో పెట్రోల్ పై 31 శాతం స్టేట్ వ్యాట్ తో పాటు, రూ.4 అదనపు వ్యాట్, రోడ్ డెవలప్‌మెంట్ సెస్ కింద మరో రూపాయి వసూలు చేస్తున్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి లేదా స్టేట్ టాక్స్‌లు తగ్గించి ధరలు ఎందుకు దించలేకపోతున్నారో సమాధానం చెప్పాలి అని వరుదు కల్యాణి డిమాండ్ చేసారు. గత మా వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్ గారు ధరల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టి వినియోగదారులకు అండగా నిలిచారు. మహారాష్ట్రలో వర్షాల వల్ల టమాటా ధరలు పెరిగినప్పుడు, మా జగన్ ప్రభుత్వం కిలో రూ.150 పెట్టి రైతుల వద్ద కొనుగోలు చేసి, వినియోగదారులకు కేవలం రూ.50లకే సబ్సిడీపై అందించింది. ఐదేళ్లలో 8,460 టన్నుల టమాటాలను, రూ.69 కోట్లతో 94,335 క్వింటాళ్ల ఉల్లిపాయలను కొనుగోలు చేసి తక్కువ ధరకే ప్రజలకు మేము అందించాం. ఫోర్టిఫైడ్ గోధుమ పిండిని కిలో రూ.11లకే ఇచ్చాము. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రూ.7,758 కోట్లు వెచ్చించి ప్రజలకు సబ్సిడీపై సరుకులు అందించాం. కానీ, చంద్రబాబు ప్రభుత్వం మాత్రం ధరల నియంత్రణపై కనీసం ఒక్క సమీక్ష కూడా చేయలేదు అని వరుదు కల్యాణి మండిపడ్డారు.

# వైద్యవిద్య ఫీజుల పెంపు

**10 నుంచి 15 శాతం పెరుగుదల**

**మెడికోలకు ప్రభుత్వం షాక్**

(అమరావతి - జయజయహే)

ప్రభుత్వం వైద్యవిద్య అభ్యసించే విద్యార్థులకు బిగ్ షాక్ ఇస్తూ ఎంబీబీఎస్, బీడీఎస్, పీజీ కోర్సుల ఫీజులను పెంచుతూ అధికారికంగా నిర్ణయం తీసుకుంది. వైద్యారోగ్యశాఖ జారీ చేసిన కొత్త ఉత్తర్వుల ప్రకారం, విద్యార్థులపై ఆర్థిక భారం పడనుంది. ఈ పెంపుదల రాబోయే 2026-27 విద్యాసంవత్సరం నుంచే అమల్లోకి రానుండటంతో, మెడిసిన్ సీటు సాధించాలని ఆశించే అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు తమ బడ్జెట్‌ను మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. యుజి కోర్సులైన ఎంబీబీఎస్, బీడీఎస్‌లలో ఫీజులను ప్రభుత్వం 10 శాతం పెంచింది. సవరించిన ధరల ప్రకారం ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా సీటు ఫీజు రూ.18,150 కాగా, మేనేజ్‌మెంట్ కోటా రూ. 14.52 లక్షలు, ఎన్నారై కోటా రూ. 43.56 లక్షలుగా నిర్ణయించారు. అలాగే బీడీఎస్ కోర్సు విషయానికొస్తే కన్వీనర్ కోటా సీటు రూ. 15,730, మేనేజ్‌మెంట్ కోటా రూ. 4.84 లక్షలు, ఎన్నారై కోటా ఫీజు రూ. 14.52 లక్షలుగా ఖరారైంది. వైద్యవిద్య పీజీ కోర్సుల ఫీజును ప్రభుత్వం ఏకంగా 15 శాతం మేర పెంచింది. కొత్త విధానంలో పీజీ కన్వీనర్ కోటా సీటు రూ. 5.71 లక్షలు, మేనేజ్‌మెంట్ కోటా రూ. 11.42 లక్షలు కాగా, ఎన్నారై కోటా ఫీజు ఏకంగా రూ. 66.12 లక్షలకు చేరింది. వీటితో పాటు సూపర్ స్పెషాలిటీ కోర్సుల ఫీజును రూ. 19.38 లక్షలుగా నియోగిస్తూ వైద్యారోగ్యశాఖ జీవో విడుదల చేసింది.

# ఇకపై రెడ్ లేబుల్ వార్నింగ్..!

మొదటి పేజీ తరువాయి...



సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. ప్రతిపాదన ప్రకారం.. నిర్దేశిత పరిమితులకు మించి హానికర పోషకాలు ఉన్న ఆహార ఉత్పత్తుల ప్యాకెట్ ముందు భాగంలో రెడ్ కలర్ షడ్భుజి (హెక్సాగన్) వార్నింగ్ గుర్తు కనిపిస్తుంది. అంటే.. ఈ ప్రొడక్టులో ఫ్యాట్ ఎక్కువగా ఉంటే హై ఫ్యాట్ , షుగర్ కంటెంట్ ఎక్కువగా ఉంటే హై షుగర్, సాల్ట్ ఎక్కువగా ఉంటే హై సాల్ట్ వంటి వార్నింగ్ లేబుల్స్ స్పష్టంగా కనిపించేలా చేయనున్నారు. ఒకటి కన్నా ఎక్కువ పోషకవిలువలు అధికంగా ఉంటే వాటి వివరాలను ఇకపై కలిపి చూపిస్తారు. అధికంగా చక్కర కలిపిన పానీయాలకు ప్రత్యేకంగా 'హై స్వీటెన్డ్ బివరేజ్ అనే వార్నింగ్ లేబుల్ కూడా ఇక ఫుడ్ ప్యాకేజ్డ్ ప్యాకేట్లపై కనిపించనుంది. ముఖ్యంగా ఈ సమాచారాన్ని ప్యాకెట్ బ్యాక్ సైడ్ చిన్న అక్షరాల్లో దాచిపెట్టకుండా, ఫ్రంట్ సైడ్ వినియోగదారులకు పెద్దగా కనిపించనుంది. ఇందుకోసం వార్నింగ్ అక్షరాల ఫాంట్ సైజును కూడా పెంచాలని ఎఫ్ ఎస్ ఎస్ ఏఐ ప్రతిపాదించింది.

**రెండు దశల్లో అమలు? :**

ఈ కొత్త ఫ్రంట్ ప్యాక్ న్యూట్రిషియన్ లేబులింగ్ విధానాన్ని దశలవారీగా అమలు చేయాలని ఎఫ్ఎస్ఎస్ఏఐ భావిస్తోంది. తొలి దశలో రెండు లేదా అంతకంటే ఎక్కువ పోషకాలు నిర్దేశిత పరిమితులను మించిన ఉత్పత్తులను చేర్చనున్నారు. ఆ తర్వాత ఒక్క పోషకం అధికంగా ఉన్న ఉత్పత్తులకు కూడా ఈ నిబంధనను విస్తరించే అవకాశం ఉంది. ఒకే పదార్థంతో తయారైనా ప్రొడక్టు లేదా నేచురల్ ఫ్యాట్, షుగర్, సాల్ట్ ఎక్కువగా ఉండే కొన్ని ప్రొడక్టులకు మాత్రం దీని నుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రతిపాదించారు. నెయ్యి, వంట నూనె, చక్కెర, బెల్లం, తేనె వంటి ఉత్పత్తులు ఇందులో ఉండొచ్చు. అయితే, ప్రస్తుతం ఇది ప్రతిపాదన దశలోనే ఉంది. పూర్తి స్థాయిలో నిబంధనలు, అమలు తేదీపై అధికారిక నిర్ణయం రావాల్సి ఉంది. ప్యాకేజ్డ్ ఫుడ్ లేబులింగ్ విషయంలో చాలాకాలంగా వివాదం కొనసాగుతోంది. ఎఫ్ఎస్ఎస్ఏఐ మొదట్లో స్టార్-రేటింగ్ విధానాన్ని ఇండియన్ న్యూట్రిషన్ రేటింగ్ పేరుతో ప్రవేశపెట్టాలని భావించింది. అయితే, కంపెనీలతో ఏకాభిప్రాయం కుదరక ఈ ప్లాన్ నిలిచిపోయింది. ఆ తర్వాత, 3ూ, అవర్ హెల్త్ సొసైటీ దాఖలు చేసిన పీఎల్ఐ పిటిషన్‌పై విచారణ సమయంలో సుప్రీంకోర్టు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నేరుగా వార్నింగ్ కనిపించేలా రెడ్ కలర్ లేబుళ్లను ఉంచాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు జోక్యంతో ఇప్పుడు ఎఫ్ఎస్ఎస్ఏఐ అమలు చేయనుంది.

# వారంలో లబ్ధిదారుల జాబితా..?

చేయనుందని తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించి కేంద్రానికి పంపించింది. కేంద్రం మరోసారి పరిశీలన చేపట్టి ఇళ్లను మంజూరు చేయనుంది.

**4 లక్షల ఇళ్లు మంజూరు**

ఇప్పటికే పీఎం ఆవాస్ యోజన పథకం కింద 77 వేల ఇళ్లు మంజూరు చేయగా.. ఇప్పుడు మరో 4 లక్షల ఇళ్లకు ఆమోదం లభించింది. దీంతో వీటిని జిల్లాల వారీగా లబ్దిదారులకు కేటాయించనున్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని పేదలు దాదాపు 9 లక్షల మంది ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. వీరికి ఇల్లు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది. ఈ క్రమంలో కేంద్రం 4 లక్షల ఇళ్లు మంజూరు చేసేందుకు ముందుకొచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఈ ఇళ్లను కేటాయించనున్నారు. త్వరలోనే అర్హులకు మంజూరు పత్రాలను అందించే అవకాశముంది. అటు పీఎం ఆవాస్ యోజన పట్టణ 1.0 పథకం కింద 19 లక్షల వరకు ఇళ్లు ఇప్పటివరకు రాష్ట్రానికి మంజూరు అవ్వగా.. ఇప్పటివరకు 3.71 లక్షల ఇళ్ల నిర్మాణం మొదలవ్వలేదు. ఇక 4 లక్షల ఇళ్లు నిర్మాణ దశలోనే ఉన్నాయి. దీంతో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసిన తర్వాత కొత్త ఇళ్ల మంజూరు కోసం రిక్వెస్ట్ పెట్టుకోవాలని సూచించింది. పట్టణాల్లోని పేదల కోసం కొత్తగా పీఎం ఆవాస్ యోజన పట్టణ-1.0 పథకం కింద ఇల్లు మంజూరు చేయాలంటే ప్రస్తుతం ఉన్న ఇళ్లను పూర్తి చేయాల్సి ఉంటుంది. దీంతో పట్టణ ప్రాంతాల్లో కొత్త ఇళ్ల మంజూరుకు ఇది పెద్ద అడ్డంకిగా మారింది. అటు కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఏపీలోని పేదలకు ఇళ్లను నిర్మించే పథకాన్ని కూటమి ప్రభుత్వం చేపడుతోంది. కాగా కేంద్ర ప్రభుత్వం పీఎం ఆవాస్ యోజన పథకాన్ని 2029 వరకు పొడిగించింది. ఈ స్కీమ్ ద్వారా స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే పేదలకు రూ.1.50 లక్షల సాయం అందిస్తోంది. ఇక రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష సాయం అందిస్తుండగా.. మొత్తం రూ.2.50 లక్షల ఆర్థిక సాయం పొందవచ్చు. ఇందుకోసం అవసరమైన ధృవపత్రాలు సమర్పించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

# మున్సిపల్ చట్టాల సవరణ

మొదటి పేజీ తరువాయి...

డిప్యూటీ మేయర్ పదవుల సంఖ్యను రెండింటి నుంచి ఒకటికి తగ్గించారు. అదే విధంగా మున్సిపాలిటీలలో ఉన్న వైస్ చైర్మన్ పదవులను కూడా రెండింటి నుంచి ఒకటికి కుదిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గవర్నర్ ఆమోదం పొందిన ఈ సవరణలను త్వరలోనే అధికారిక గెజిట్‌లో ప్రచురిస్తూ న్యాయ శాఖ ఉత్తర్వులు జారీ చేయనుంది. గెజిట్ ప్రచురణతో ఈ మార్పులకు పూర్తి చట్టబద్ధత లభించనుంది. మరోవైపు కొత్త జిల్లాల ఏర్పాటుకు అనుగుణంగా జిల్లా పరిషత్‌ల పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. ప్రస్తుతం ఉన్న 13 జిల్లా పరిషత్‌ల స్థానంలో మొత్తం 28 జెడ్పీలను ఏర్పాటు చేసేందుకు పంచాయతీరాజ్ చట్టానికి సవరణలు చేశారు. ఈ సవరణ చట్టానికి కూడా గవర్నర్ ఆమోదం లభించడంతో రాష్ట్రంలో జెడ్పీల సంఖ్య పెరగనుంది. స్థానిక సంస్థల పదవుల కుదింపు, జెడ్పీల పెంపుతో ఏపీ పాలనా వ్యవస్థలో సరికొత్త అధ్యాయం ప్రారంభం కానుంది.

# డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు శ్రీ సత్యదేవా నర్సరీ సందర్శన

**రాజమహేంద్రవరం: జయ జయహే : ఆగస్టు 29:**

కడియంలోని శ్రీ సత్యదేవా నర్సరీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కె . రఘురామకృష్ణరాజు సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీ అధినేత శ్రీ పుల్లా ఆంజనేయులు అరుదైన ఆగ్లోనిమా థాయ్ బట్టర్ ఫ్లై మొక్కను బహూకరించి ఆయనకు ఘన స్వాగతం పలికారు.నర్సరీలో పెంచుతున్న వేలాది రకాల అలంకార, పండ్ల, ఔషధ మొక్కలను పరిశీలించిన డిప్యూటీ స్పీకర్ వాటి వైవిధ్యాన్ని చూసి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా అవకాడో చెట్టును పరిశీలిస్తూ, మన ప్రాంత వాతావరణంలోనూ ఈ విదేశీ పంట విజయవంతంగా సాగు కావడం ఆనందదాయకమని పేర్కొన్నారు.అలాగే లక్ష్మణ ఫలం, హనుమాన్ ఫలం మొక్కల



ప్రత్యేకతలు, వాటి సాగు విధానం, ఆరోగ్యప్రయోజనాలపై నర్సరీనిర్వాహకులను అడిగితెలుసుకున్నారు. ఒకేచోట ఇన్ని వేల రకాల మొక్కలను చూడడం తన అదృష్టమని, అలాంటి అరుదైన సేకరణను ప్రజలకుఅందుబాటులో ఉంచడం శ్రీ సత్యదేవా నర్సరీకే సాధ్యమైందని ఆయనప్రశంసించారు. భవిష్యత్తులో విదేశాల నుంచి దిగుమతి అయ్యే ఆధునిక మామిడి రకాల మొక్కలు భారతీయ ఉద్యాన పంటలకు మరింత విలువను తీసుకువస్తాయని, రైతులకు అధిక ఆదాయం అందించే అవకాశాలు పెరుగుతాయని డిప్యూటీ స్పీకర్ అభిప్రాయపడ్డారు. ఉ ద్యానవన రంగంలో కడియం నర్సరీల సేవలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడం గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవా నర్సరీ ప్రతినిధులు, సిబ్బంది, ఉద్యానప్రియులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



## దోసకాయలపల్లి ఫుడ్ పాయిజన్ ఘటనపై మంత్రి దుర్గేష్ ఆరా

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి :**

తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం దోసకాయలపల్లి పరిధిలోని జీఎస్‌హెచ్ జూనియర్ కళాశాల హాస్టల్‌లో సుమారు 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఫుడ్ పాయిజన్ ఘటనపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పందించారు. ఘటన సమాచారం అందిన వెంటనే జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరితో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. బాధితులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్యాన్ని వైద్య అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించామని, ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని కలెక్టర్ మంత్రికి వివరించారు. హాస్టల్‌లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టడంతో పాటు మంచినీటి ట్యాంకులు, సంపులను బ్లీచింగ్ చేసి పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టళ్లలో ఆహార నాణ్యత, పారిశుద్ధ్యం, మంచినీటి పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక నిఘా ఉంచాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.




## తెలుగు భాషకు సముచిత పీఠం: మంత్రి కందుల దుర్గేష్

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

తెలుగు భాష పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గిడుగు వేంకట రామమూర్తి పంతులు 163వ జయంతి సందర్భంగా విజయవాడలోని డా. బి.ఆర్. అంబేద్కర్ కళావేదికలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 19 మంది ప్రముఖులకు తెలుగు భాషా పురస్కారాలు--2026' అందజేశారు. పురస్కార గ్రహీతలకు రూ.25 వేల నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందించారు. ప్రజలు మాట్లాడే వ్యావహారిక భాషకు గౌరవం తీసుకొచ్చిన మహనీయుడు గిడుగు రామమూర్తి పంతులు అని మంత్రి కొనియాడారు. ప్రాథమిక విద్య మాతృభాషలోనే సాగాలని, తెలుగు భాషను ప్రతి ఒక్కరూ మాట్లాడటం, చదవడం, రాయడం ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.ప్రతి జిల్లాలో వ్యావహారిక భాషా సంఘాలు ఏర్పాటుకు సహకరిస్తామని తెలిపారు. ఉగాది, కందుకూరి, తెలుగు భాషా పురస్కారాలను ప్రతిఏటా క్రమం తప్పకుండా అందజేస్తామని వెల్లడించారు. సెప్టెంబర్ మొదటి వారంలో నంది నాటకోత్సవాల నిర్వహణపై కీలక ప్రకటన చేస్తామని, ఏడాదిలోనే నంది నాటకోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు.ఈ సందర్భంగా గిడుగు మునిమనవడు నాగేశ్వరరావు రచించిన 'కావ్య మల్లికలు' పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సాంస్కృతిక సృజనాత్మక సమితి ఛైర్మన్ తేజస్వి పొడపాటి, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, అధికార భాషా సంఘం ఛైర్మన్ పూల విక్రమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన తెలుగు భాష దినోత్సవ వేడుకలు

**అనకాపల్లి జయ జయహే**

సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్ల నాగభూషణం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో వన్వే డౌన్ జంక్షన్లో గల తెలుగు తల్లి విగ్రహం వద్ద అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు బల్ల నాగభూషణం తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేసే తెలుగు తల్లికి నీరాజనాలు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు వారు రాసిన ఆముక్త మాల్యద కావ్యము తెలుగు భాషలో వ్రాసి దేశభాషలందు తెలుగు లెస్స అని రాసి భాష పై తనకు గల మక్కువ భక్తిని చాటి తెలియజేశారు ఎందరో మహాకవులు తెలుగు భాషలో ఎన్నో గ్రంథాలు కావ్యాలు పురాణాలు వ్యాసాలు కథలు




కవితలు వ్రాసి తెలుగు భాషా వ్యాప్తికి ఉన్న అర్థం పరమార్థం తెలుగు భాషలో ఉన్న తీయదనాన్ని అందరకు పరిచయం చేశారు మన కవులు, మన రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషను రాజ్య భాషగా గుర్తించి తెలుగు భాషను అధికారికంగా తెలుగు భాషగా చేసి తెలుగు భాష వ్యాప్తికి కృషి చేశారు అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు భాషలోనే రాతలు ప్రతులు జరిగేలా ఆదేశాలు ను జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా సిద్ధార్థ సోషల్ సర్వీస్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు స్వీట్లు పంచి తెలుగు భాషా అభిమానాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో సిద్ధార్థ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఆర్ మల్లేశ్వరరావు కార్యవర్గ సభ్యులు బి సోమరాజు అయ్యగారు వెంకటరమణమూర్తి ఉడా నాగేశ్వరరావు బి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**అనకాపల్లి జయ జయహే**

అనకాపల్లి బాడీ బిల్డర్స్ అండ్ ఫిట్నెస్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం ప్రకటించిన జాతీయ క్రీడా దినోత్సవం శనివారం అనకాపల్లి శ్రీ రాందేవ్ జిమ్ నందు ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెక్రటరీ కృష్ణాజి మరియు శిలపరశెట్టి బాబి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా కృష్ణాజి మాట్లాడుతూ ధ్యాన్చంద్ 1905లో జన్మించారని ఈ రోజున 121వ జయంతి అలాగే ఈరోజు క్రీడ దినోత్సవం గా జరుపుకుంటున్నామని వారు పేర్కొన్నారు. శిలపర శెట్టి బాబి మాట్లాడుతూ హాకీ క్రీడలో 1928,1932,1936లో వరుసగా మూడుసార్లు ఒలింపిక్స్ లో గోల్డ్ మెడల్స్ సాధించారని 1956 లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రకటించింది అని హాకీ మాంత్రికుడుగా పేరుగాంచారని ఆయన పేర్కొన్నారు కరి మత్తుల శ్రీను మాట్లాడుతూ ధ్యాన్చంద్ ని ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో పాల్గొంటున్న మన భారత పౌరులు భారత దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి అని వారు కోరారు జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని శ్రీ రాందేవ్ విద్యార్థులకు బస్ కి పోటీలు నిర్వహించి జిమ్ నిర్వాహకులైనా అమరపల్లి కృష్ణా జి కే శ్రీను జి నరసింగరావు జి నాగేశ్వరావు విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో బాడీ బిల్డింగ్ సభ్యులు కమ్మరపల్లి కృష్ణాజి శిలపరశెట్టి బాబి (నేషనల్ బాడీ బిల్డర్) ఎన్ వీ చంద్రశేఖర్ బోయిన నరేంద్ర మద్దాల రాకేష్ ఉగ్గిన శ్రీను సిలపరిశెట్టి ప్రసాద్ బాబు డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు




## తెలుగు భాష పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**రాజమహేంద్రవరం:జయ జయహే : ఆగస్టు 29 :**

తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రాజమహేంద్రి మహిళ డిగ్రీ, పిజి కళాశాలలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి విగ్రహానికి కళాశాల డైరెక్టర్ తేతలి సత్య సౌందర్య, ప్రిన్సిపల్ ఎం.కె .ఎస్. ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.డైరెక్టర్ తేతలి సత్య సౌందర్యమాట్లాడుతూ తెలుగు భాషకు విశిష్ట చరిత్ర, సాహిత్య సంపద, సంస్కృతి ఉన్నాయని, గిడుగు వెంకట రామమూర్తి వ్యవహారిక భాష అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆధునిక యుగంలో విద్య, పరిపాలన, సాంకేతిక రంగాల్లో తెలుగు వినియోగం పెరగాలని, యువత తెలుగు చదవడం, రాయడం, మాట్లాడడం అలవర్చుకోవాలని సూచించారు.ప్రిన్సిపల్ ఎం.కె .ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాష మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవానికి ప్రతీక అని, భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.వ్యాసరచన పోటీల్లో బి. సత్య ప్రసన్న (ఇంటర్ ప్రథమ సంవత్సరం) ప్రథమ బహుమతి, పద్యరచన పోటీల్లో బి. జాహ్నవి (డిగ్రీ ప్రథమ సంవత్సరం) ప్రథమ బహుమతి సాధించగా, విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు వీరలక్ష్మి, సుబ్బలక్ష్మి, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## క్రీడా దినోత్సవం సందర్భంగా లక్ష్మణ్‌కు సత్కారం

**భీమారావు, రాంబాబు చేతుల మీదుగా ఘన సత్కారం**

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిడదవోలు పట్టణ ప్రజల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక డొక్కా సీతమ్మ హైస్కూల్‌లో పర్వతారోహకుడు కంచడపు లక్ష్మణ్‌ను పట్టణ ప్రజలసంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వలరాంబాబు, ప్రధాన ఉపాధ్యాయుడు నేతల భీమారావు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నేతల భీమారావు మాట్లాడుతూ మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లక్ష్మణ్ మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్, మౌంట్ ఎల్బ్రస్, మౌంట్ కిలిమంజారోలను అధిరోహించి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారని ప్రశంసించారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వద్ద జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారని కొనియాడారు. విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకుని దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు ఆనంద్, నరసింహ, సుమంత్, డేవిడ్, అన్విష్, సాయి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబం ఆత్మహత్య

**భార్య, పిల్లలకు విషం ఇచ్చి భర్త ఉరి**

**చింతల అగ్రహారం కాలనీలో దారుణం**

**కుటుంబ కలహాలా..? ఆర్థిక సమస్యలా అని ఆరా**

**దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**(విశాఖపట్నం - జయజయహే)**

గుండెలను పిండేసే దారుణ సంఘటన వెలుగుచూసింది. ఆర్థిక సమస్యలు లేదా మరేవైనా మనస్పర్థలో తెలియదు గానీ, కన్నవారి చేతులతోనే కన్నబిడ్డల ప్రాణాలు తీసి, ఆపై దంపతులిద్దరూ బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ విషాదకర ఘటన పెందుర్తి మండలం పరిధిలోని చింతలగ్రహారం కాలనీలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. చింతలగ్రహారం కాలనీలో నివసిస్తున్న మల్లా వినోద్‌కుమార్ అనే వ్యక్తి తన కుటుంబంతో సహా ఈ ఘాతకానికి ఒడిగట్టాడు. వినోద్‌కుమార్ మొదట తన భార్యకు, ఇద్దరు కుమార్తెలకు ఆహారంలో విషం కలిపి ఇచ్చి చంపేసినట్లు తెలుస్తోంది. ముగ్గురూ ప్రాణాలు విడిచారని నిర్ధారించుకున్న అనంతరం, అతను కూడా విషం తాగి లేదా ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు వదిలినట్లు భావిస్తున్నారు. ఒకే ఇంట్లో నలుగురు మృతి చెంది పడి ఉ ఒడటంతో స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఇంట్లో నుంచి ఎలాంటి కదలికలు లేకపోవడంతో అనుమానం వచ్చిన పొరుగువారు పరిశీలించగా ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. వెంటనే వారు పెందుర్తి పోలీసులకు సమాచారం అందించారు. క్లూస్ టీమ్, ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇల్లును పరిశీలించారు. నాలుగు మృతదేహాలను స్వాధీనం చేసుకుని, పంచనామా నిమిత్తం స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ఇలా ఒకేసారి ప్రాణాలు కోల్పోవడంతో చింతలగ్రహారంలో శోకసంద్రం అలుముకుంది. అసలు వీరు ఈ నిర్ణయం తీసుకోవడానికి గల బలమైన కారణాలు ఏంటి? అప్పుల బాధలా, కుటుంబ కలహాలా లేక అనారోగ్య సమస్యలా అనే కోణంలో పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు. మృతుల మొబైల్ ఫోన్లు, ఇంట్లో దొరికిన ఆధారాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. పోలీసుల సమగ్ర దర్యాప్తు అనంతరమే ఈ ఘోర కలికలానికి సంబంధించిన పూర్తి నిజాలు వెలుగులోకి రానున్నాయి.

## గిరిజన విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 29,జయ జయహే**

శ్రీకాళహస్తి పట్టణంలోని లంకమిట్ట ప్రాంతంలో గిరిజన విద్యార్థులకు ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ కోటేశ్వర బాబు శనివారం తన ఉదారతను చాటుకున్నారు. సొసైటీ ఫర్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్యూషన్ సెంటర్‌లో 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు చదువుతున్న 43 మంది విద్యార్థులకు పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో ఉపయోగపడేలా నాణ్యమైన ప్లేట్లు, గ్లాసులు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్థానికులు, ట్యూషన్ సెంటర్ నిర్వాహకులు మాట్లాడుతూ పేద గిరిజన విద్యార్థుల అవసరాలను గుర్తించి సహాయం అందించిన డాక్టర్ కోటేశ్వర బాబు సేవా నిరతిని అభినందించారు. ఆయన అందించిన సహాయం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్యూషన్ మాస్టర్ షేక్ అజారుద్దీన్, విశాలాంధ్ర రిపోర్టర్ పురుషోత్తం, మస్తాన్, శైల, పుష్ప, ధర్మమ్మ, గాయత్రి, ధిల్లేశ్వరి, చెంచమ్మ, శ్రీలత, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.



For a pure tomorrow.. జయహో



## లాభాలున్నాయి... పెట్టుబడులెక్కడ?

(హెచ్.ప్రతాప్)

భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఒక ఆసక్తికరమైన వైరుధ్యాన్ని ఎదుర్కొంటోంది. కంపెనీల లాభాలు గణనీయంగా పెరుగుతున్నాయి. వాటి ఆర్థిక స్థితిగతులు బలపడ్డాయి. అప్పుల భారం తగ్గింది. నగదు నిల్వలు మెరుగుపడ్డాయి. అయినప్పటికీ, ఈ లాభాలకు అనుగుణంగా కొత్త కర్మాగారాలు, యంత్రాలు, ఉత్పత్తి సామర్థ్య విస్తరణపై ప్రైవేటు పెట్టుబడులు ఆశించిన స్థాయిలో పెరగడం లేదు. కొవిడ్ తర్వాత కార్పొరేట్ లాభదాయకత వేగంగా పుంజుకున్నప్పటికీ, మూలధన పెట్టుబడులు అదే స్థాయిలో ముందుకు సాగకపోవడం ఆర్థిక విధానకర్తల దృష్టిని ఆకర్షిస్తోంది.

గణాంకాలు ఈ వైరుధ్యాన్ని మరింత స్పష్టం చేస్తున్నాయి. లిస్టెడ్ కంపెనీల సమిష్టి నికర లాభాలు స్థూల దేశీయోత్పత్తిలో దాదాపు 6 శాతానికి చేరువయ్యాయి. అయితే వాటి మూలధన వ్యయం జీడీపీలో సుమారు 3.6--3.7 శాతం వద్దే ఉంది. అంటే కంపెనీలు సంపాదిస్తున్న లాభాల్లో గణనీయమైన భాగం కొత్త ఉత్పాదక ఆస్తుల సృష్టికి మళ్లడం లేదు. లాభాలు పెరుగుతున్నా, వాటి ఆధారంగా భవిష్యత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే పెట్టుబడులు అదే వేగంతో రావడం లేదు.

అయితే దీనిని కేవలం కార్పొరేట్ల పెట్టుబడి విముఖతగా చూడటం సరైంది కాదు. భారీ పెట్టుబడులకు ముందు భవిష్యత్ డిమాండ్‌పై స్పష్టమైన నమ్మకం అవసరం. ఇప్పటికే ఉన్న కర్మాగారాలు, యంత్రాల సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకునే అవకాశం ఉన్నప్పుడు కొత్త యూనిట్లపై వేల కోట్ల రూపాయలు వెచ్చించేందుకు కంపెనీలు సహజంగానే వెనుకాడతాయి. దేశీయ డిమాండ్ బలపడుతున్నప్పటికీ, అది దీర్ఘకాలికంగా స్థిరంగా కొనసాగుతుందనే విశ్వాసం మరింత బలపడాల్సి ఉంది.

ప్రపంచ ఆర్థిక అనిశ్చితి కూడా మరో కీలక కారణం. అమెరికా వాణిజ్య విధానాల్లో మార్పులు, భౌగోళిక ఉద్రిక్తతలు, ముడిసరుకు ధరల్లో హెచ్చుతగ్గులు, అంతర్జాతీయ సరఫరా గొలుసుల్లో అంతరాయాలు, ఎగుమతి మార్కెట్లలో అనిశ్చితి వంటి పరిణామాలు దీర్ఘకాలిక పెట్టుబడి నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నాయి. ఒకసారి భారీ మూలధనాన్ని కర్మాగారంలో పెట్టుబడి పెడితే, పరిస్థితులు మారినప్పుడు ఆ పెట్టుబడిని సులభంగా వెనక్కి తీసుకోవడం సాధ్యం కాదు.

అయితే భారత్ దీర్ఘకాలంలో 7--8 శాతం స్థాయి ఆర్థిక వృద్ధిని కొనసాగించాలంటే ప్రభుత్వ మూలధన వ్యయం మాత్రమే సరిపోదు. రహదారులు, రైల్వేలు, విద్యుత్, పోర్టులు, రక్షణ, డిజిటల్ మౌలిక వసతులపై ప్రభుత్వ పెట్టుబడులు ప్రైవేటు రంగంలోనూ కొత్త పెట్టుబడులకు దారితీయాలి. బ్యాంకుల రుణ లభ్యత, వడ్డీ రేట్ల స్థిరత్వం, విధానపరమైన స్పష్టత, వేగవంతమైన అనుమతులు కూడా కీలకం.

ఎందుకంటే లాభాలు ఆర్థిక వ్యవస్థకు బలం అయితే, పెట్టుబడులు దాని భవిష్యత్‌కు బాటలు వేస్తాయి. కంపెనీలు లాభాలను కేవలం నగదు నిల్వలుగా ఉంచితే తాత్కాలికంగా ఆర్థిక భద్రత పెరగవచ్చు. కానీ కర్మాగారాలు, సాంకేతికత, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, కొత్త ఉత్పత్తులపై పెట్టుబడులు పెరిగితేనే ఉత్పాదకత, ఉపాధి, ఎగుమతులు విస్తరిస్తాయి.

అందువల్ల ఇకపై ప్రభుత్వం తన మూలధన వ్యయాన్ని మాత్రమే లెక్కించకుండా, "ప్రైవేటు రంగాన్ని ఎంత మేర పెట్టుబడుల దిశగా నడిపించగలిగాం?" అనే ప్రశ్నకు కూడా సమాధానం చెప్పాలి. భారత ఆర్థిక వ్యవస్థకు ఇప్పుడు అవసరమైనది కేవలం లాభాల వృద్ధి కాదు. లాభాలను పెట్టుబడులుగా, పెట్టుబడులను ఉత్పత్తిగా, ఉత్పత్తిని ఉపాధిగా మార్చే నిరంతర ఆర్థిక చక్రం.

# సముద్ర దేవుడు: సహనం, సంభాషణకు ప్రతీక




రామాయణంలో సముద్ర దేవుని పాత్ర పరిమితమైనదిగా కనిపించినప్పటికీ, అది అందించే సందేశం అత్యంత గంభీరమైనది. లంకకు చేరుకోవడానికి సముద్రంపై వంతెన నిర్మించాల్సిన సందర్భంలో రాముడు సముద్ర దేవుని ప్రార్థిస్తాడు. మొదట సముద్ర దేవుడు మౌనంగా ఉన్నప్పటికీ, తరువాత ప్రత్యక్షమై సమస్య పరిష్కారానికి తగిన మార్గాన్ని సూచిస్తాడు. ఈ సంఘటన సహనం, సంభాషణ, వివేకం, రాజనీతిజ్ఞానం వంటి విలువల ప్రాధాన్యాన్ని తెలియజేస్తుంది.

### శ్రీరాముని సహనానికి పరీక్ష

లంకకు వెళ్లే మార్గం కోసం శ్రీరాముడు మూడు రోజులపాటు సముద్రాన్ని ప్రార్థించాడు. అయినప్పటికీ సముద్ర దేవుడు స్పందించకపోవడంతో శ్రీరాముడు ఆగ్రహించి సముద్రాన్ని ఎండగట్టాలని నిర్ణయించుకున్నాడు. శ్రీరాముని కోపం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తే, అనంతరం జరిగిన పరిణామాలు ఆత్మనిగ్రహం ఎంత ముఖ్యమో నిరూపిస్తాయి.

సముద్ర దేవుడు ప్రత్యక్షమై తన సహజ స్వభావాన్ని వివరించి, సముద్రాన్ని దాటడానికి నిర్మాణాత్మకమైన మార్గాన్ని సూచించాడు. సమస్యను బలప్రయోగంతో పరిష్కరించడానికి బదులుగా, ప్రకృతి ధర్మాన్ని గౌరవిస్తూ కార్యాచరణ చేపట్టాలని తెలియజేశాడు.

### చర్చలతో చిక్కులకు పరిష్కారం

ఈ సంఘటన అందించే ప్రధాన సందేశం స్పష్టమైనది---ప్రతి సమస్యకూ తక్షణ ప్రతిఘటన లేదా బలప్రయోగం పరిష్కారం కాదు. సంభాషణ, పరస్పర అవగాహన, సహనం ద్వారా అనేక క్లిష్టమైన సమస్యలకు పరిష్కారం కనుగొనవచ్చు.

సముద్ర దేవుడు శ్రీరాముని శక్తిని తిరస్కరించలేదు; అదే సమయంలో తన స్వభావాన్ని కూడా విడిచిపెట్టలేదు. ఇద్దరి మధ్య జరిగిన సంభాషణ ద్వారా ఒక ఆచరణాత్మక పరిష్కారం రూపుదిద్దుకుంది. ఇదే నిజమైన రాజనీతిజ్ఞానం.

### రాజనీతి బలహీనత కాదు

రాజనీతిజ్ఞానం అంటే సమస్యల నుంచి తప్పించుకోవడం లేదా ప్రత్యర్థికి లొంగిపోవడం కాదు. అది సహనం, ఆత్మనియంత్రణ, సమయస్ఫూర్తి, పరస్పర గౌరవంతో కూడిన నిర్ణయ ప్రక్రియ. పరిస్థితిని పూర్తిగా అర్థం చేసుకొని, అందరికీ మేలు చేసే పరిష్కారాన్ని అన్వేషించడమే రాజనీతి.

సముద్రం పైకి ప్రశాంతంగా కనిపించినప్పటికీ, దాని లోతు అపారం. అలాగే నిజమైన నాయకుడు ఆవేశంతో కాకుండా లోతైన ఆలోచనతో నిర్ణయాలు తీసుకుంటాడు. శక్తిని ప్రదర్శించడం కంటే దానిని ఎప్పుడు, ఎలా వినియోగించాలో తెలుసుకోవడమే నాయకత్వ పరిపక్వత.

### సహకారంతో నిర్మించిన విజయసేతువు

సముద్ర దేవుని సూచనతో శ్రీరాముడు నళుడు, నీలుడు, వానర సైన్యం సహాయంతో సముద్రంపై సేతువును నిర్మించాడు. ఇది కేవలం లంకకు చేరుకునే వంతెన మాత్రమే కాదు; సంభాషణ, సలహా, సామూహిక కృషితో అసాధ్యాన్ని సాధ్యం చేసిన విజయానికి ప్రతీక.

ఒక వ్యక్తి ఎంత శక్తిమంతుడైనా, ప్రతి సమస్యను ఒంటరిగా పరిష్కరించలేడు. సరైన వ్యక్తుల నైపుణ్యాన్ని గుర్తించడం, వారి సహకారాన్ని స్వీకరించడం, అందరినీ ఒకే లక్ష్యం వైపు నడిపించడం ఉత్తమ నాయకత్వ లక్షణాలు. రామసేతు నిర్మాణం ఈ సామూహిక స్ఫూర్తినే ప్రతిబింబిస్తుంది.

### అంతర్జాతీయ వివాదాలకు పురాతన పాఠం

నేటి ప్రపంచంలో దేశాల మధ్య సరిహద్దు వివాదాలు, వాణిజ్య ఘర్షణలు, రాజకీయ విభేదాలు, జలవనరుల సమస్యలు నిరంతరం తలెత్తుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో యుద్ధం తక్షణ ప్రతిస్పందనగా కనిపించినా, అది శాశ్వత పరిష్కారాన్ని అందించదు. ప్రాణనష్టం, ఆర్థిక సంక్షోభం, సామాజిక అస్థిరత వంటి తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుంది.

సముద్ర దేవుని కథ దేశాలకు ఒక ముఖ్యమైన పాఠాన్ని అందిస్తుంది: మాటల ద్వారా పరిష్కరించగలిగిన సమస్యకు యుద్ధం అవసరం లేదు. దౌత్య చర్చలు, మధ్యవర్తిత్వం, పరస్పర గౌరవం, ఒప్పందాల ద్వారా శాంతిని నెలకొల్పవచ్చు. శాంతిని కోరుకోవడం బలహీనత కాదు; అది నాగరికతకు, పరిపక్వతకు సంకేతం.

### కుటుంబం నుంచి కార్యాలయం వరకు

ఈ సందేశం ప్రభుత్వాలు, రాజకీయ నాయకులకు మాత్రమే పరిమితం కాదు. కుటుంబ విభేదాలు, కార్యాలయ సమస్యలు, సామాజిక సంబంధాలలో తలెత్తే అపార్థాలు కూడా సహనం, సంభాషణతో పరిష్కరించవచ్చు.

కోపంలో పలికిన మాటలు సంబంధాలను దెబ్బతీస్తాయి. తొందరపాటుతో తీసుకున్న నిర్ణయాలు సమస్యలను మరింత క్లిష్టం చేస్తాయి. ఎదుటివారి అభిప్రాయాన్ని వినడం, సమస్య మూలాన్ని తెలుసుకోవడం, సరైన సమయంలో ప్రశాంతంగా మాట్లాడటం ద్వారా అనేక ఘర్షణలను నివారించవచ్చు.

### ప్రకృతి ధర్మాన్ని గౌరవించాలి

సముద్ర దేవుని పాత్ర మానవుడు--ప్రకృతి మధ్య ఉండాల్సిన సమతుల్యతను కూడా సూచిస్తుంది. సముద్రం జీవనాధారం. వర్షాలు, వాతావరణం, జీవవైవిధ్యం, వాణిజ్యం, మానవ మనుగడలో అది కీలకమైన పాత్ర పోషిస్తుంది. అదే సముద్రం ప్రకృతి సమతుల్యత దెబ్బతిన్నప్పుడు తుఫాన్లు, వరదలు, తీరప్రాంత విధ్వంసానికి కారణమవుతుంది.

ప్రకృతిని బలవంతంగా నియంత్రించడానికి ప్రయత్నించడం కన్నా, దాని స్వభావాన్ని అర్థం చేసుకొని సహజీవనం చేయాలి. అభివృద్ధి పేరుతో సముద్రాలు, నదులు, అడవులను అపరిమితంగా దోచుకుంటే మానవాళికే ప్రమాదం. సముద్ర దేవునితో రాముని సంభాషణ ప్రకృతి నియమాలను గౌరవిస్తూ లక్ష్యాన్ని సాధించాల్సిన అవసరాన్ని తెలియజేస్తుంది.

### సహనం లేని శక్తి ప్రమాదకరం

శక్తి స్వతహాగా మంచిదీ కాదు, చెడ్డదీ కాదు. దానిని ఎలా ఉపయోగిస్తున్నామన్నదే ఫలితాన్ని నిర్ణయిస్తుంది. సహనం, వివేకం లేని శక్తి వినాశనానికి దారితీయవచ్చు. ఈ సూత్రం రాజకీయ అధికారానికే కాకుండా శాస్త్రం, సాంకేతికత, ఆర్థిక వ్యవస్థ, కృత్రిమ మేధ వంటి ఆధునిక శక్తులకూ వర్తిస్తుంది.

మానవుడు సాధించిన పురోగతి సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలంటే దానికి నైతికత, నియంత్రణ, బాధ్యత అవసరం. సముద్ర దేవుని ప్రశాంతత, రాముని కార్యదీక్ష కలిసినప్పుడే సేతు నిర్మాణం సాధ్యమైంది. అంటే శక్తి, జ్ఞానం పరస్పరం సమన్వయమైతేనే సుస్థిరమైన విజయం లభిస్తుంది.


### శాంతే అత్యున్నత జ్ఞానం

సముద్ర దేవుడు సహనం, వివేకం, సంభాషణ, రాజనీతిజ్ఞానానికి ప్రతీక. ఆయన పాత్ర మనకు చెప్పే సత్యం ఒక్కటే---మాటలతో పరిష్కరించగలిగిన సమస్యకు ఘర్షణ అవసరం లేదు. నిజమైన బలం ఆవేశంలో కాదు; ఆత్మనిగ్రహంలో ఉంటుంది. నిజమైన నాయకత్వం ఆధిపత్యంలో కాదు; సమయోచితమైన నిర్ణయాలలో వ్యక్తమవుతుంది.

అంతర్జాతీయ వివాదాలు, సామాజిక ఘర్షణలు, కుటుంబ కలహాలు పెరుగుతున్న నేటి కాలంలో సముద్ర దేవుని స్ఫూర్తి మరింత అవసరం. సహనం సమస్యను అర్థం చేసుకునే సమయాన్ని ఇస్తుంది; సంభాషణ పరిష్కారానికి మార్గం చూపుతుంది; రాజనీతిజ్ఞానం శాంతిని స్థిరపరుస్తుంది.

"శాంతమే శ్రేయస్సుకు దారి చూపే మార్గం."

ఈ సందేశాన్ని జీవన విధానంగా స్వీకరించినప్పుడే వ్యక్తిగత ప్రశాంతత, సామాజిక సామరస్యం, ప్రపంచ శాంతి సాధ్యమవుతాయి.



ప్రొఫెసర్
విశ్వేశ్వర రావు
చెనమల్లు

# విద్యుత్--నీటి భద్రతే డిజిటల్ భవిష్యత్తుకు పునాది

(ప్రతాప్)



డిజిటల్ ఆర్థిక వ్యవస్థ అంటే మనకు ముందుగా గుర్తొచ్చేవి స్మార్ట్‌ఫోన్, యూపీఐ, క్లౌడ్, కృత్రిమ మేధస్సు, డేటా సెంటర్లు. కానీ ఈ డిజిటల్ ప్రపంచానికి మరో కనిపించని పునాది ఉంది---విద్యుత్, నీరు. డిజిటల్ లావాదేవీలు ఎంత వేగంగా పెరిగినా, డేటా సెంటర్లు ఎంత విస్తరించినా, వాటిని నడిపించే విద్యుత్, చల్లబరిచే నీరు నిరంతరం అందుబాటులో లేకపోతే డిజిటల్ విప్లవం మధ్యలోనే ఆగిపోవచ్చు.

భారతదేశం డిజిటల్ ఆర్థిక వ్యవస్థను వేగంగా విస్తరిస్తోంది. యూపీఐ నుంచి ఈ-కామర్స్ వరకు, క్లౌడ్ కంప్యూటింగ్ నుంచి కృత్రిమ మేధస్సు వరకు ప్రతి రంగంలో డేటా వినియోగం విపరీతంగా పెరుగుతోంది. ఫలితంగా డేటా సెంటర్లు ఇక లం ఐటీ మౌలిక సదు-పాయాలు కావు; అవి ఆధునిక ఆర్థిక వ్యవస్థకు విద్యుత్ గ్రిడ్లు, రహదారులంత కీలకమైన మౌలిక వ్యవస్థగా మారుతున్నాయి.

అయితే ఇక్కడే కొత్త సవాలు మొదలవుతోంది. డేటా సెంటర్లు 24 గంటలూ పనిచేయాలి. వాటికి నిరంతర విద్యుత్ అవసరం. భారీ సర్వర్లు ఉత్పత్తి చేసే వేడిని నియంత్రించడానికి శీతలీకరణ వ్యవస్థలు అవసరం. ముఖ్యంగా సంప్రదాయ కూలింగ్ విధానాల్లో నీటి వినియోగం కూడా గణనీయంగా ఉంటుంది. అంటే ఒకవైపు డిజిటల్ సేవల కోసం డిమాండ్ పెరుగుతుంటే, మరోవైపు విద్యుత్, నీటి వనరులపై అదనపు ఒత్తిడి ఏర్పడుతోంది.

ఇది కేవలం పర్యావరణ సమస్య కాదు; ఆర్థిక భద్రతకు సంబంధించిన ప్రశ్న. విద్యుత్ కొరత లేదా గ్రిడ్ అస్థిరత డేటా సెంటర్లను ప్రభావితం చేస్తే బ్యాంకింగ్, డిజిటల్ చెల్లింపులు, ప్రభుత్వ సేవలు, టెలికాం, ఆసుపత్రులు వంటి కీలక వ్యవస్థలపై ప్రభావం పడుతుంది. అదే విధంగా నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో భారీ నీటి వినియోగం చేసే పరిశ్రమలను ఏకపక్షంగా కేంద్రీకరించడం స్థానిక ప్రజల అవసరాలతో సంఘర్షణకు దారితీయవచ్చు.

అందుకే భవిష్యత్ డిజిటల్ విధానంలో "డేటా సెంటర్ ఎక్కడ నిర్మించాలి?" అనే ప్రశ్నకు కేవలం భూమి ధర సమాధానం కాకూడదు. అక్కడ విద్యుత్ లభ్యత ఎంత? పునరుత్పాదక విద్యుత్‌కు అవకాశాలున్నాయా? నీటి వనరుల పరిస్థితి ఏమిటి? భవిష్యత్ వాతావరణ మార్పుల ప్రభావం ఎంత? వరదలు, వేడి తరంగాలు వంటి ప్రమాదాలు ఉన్నాయా?---ఇవన్నీ పరిగణనలోకి తీసుకోవాలి.

ఇక్కడ రాష్ట్రాల పాత్ర కూడా కీలకం. ఇప్పటికే డేటా సెంటర్ పెట్టుబడులను ఆకర్షించేందుకు పోటీ పడుతున్న రాష్ట్రాలు నీరు, విద్యుత్, భూమి వంటి సహజ వనరుల



అసలు వ్యయాన్ని మదింపు చేయాలి. పెట్టుబడి వస్తుందనే కారణంతో వనరులపై విచక్షణారహిత రాయితీలు ఇవ్వడం దీర్ఘకాలంలో ఖరీదైన నిర్ణయంగా మారవచ్చు.

పరిష్కారం డిజిటల్ విస్తరణను అడ్డుకోవడం కాదు. డిజిటల్ వృద్ధిని వనరుల సమర్థతతో అనుసంధానించడం. డేటా సెంటర్లలో పునరుత్పాదక విద్యుత్, బ్యాటరీ నిల్వ, అధిక సామర్థ్య సర్వర్లు, ద్రవ శీతలీకరణ వంటి సాంకేతికతలను ప్రోత్సహించాలి. శుద్ధి చేసిన మురుగునీటిని కూలింగ్‌కు వినియోగించడం, నీటిని పునర్వినియోగించే వ్యవస్థలను తప్పనిసరి చేయడం వంటి చర్యలు అవసరం. డేటా సెంటర్లకు కూడా నీటి వినియోగ సామర్థ్య ప్రమాణాలు రూపొందించాలి.

అదే సమయంలో విద్యుత్ గ్రిడ్‌ను ఆధునీకరించడం అత్యవసరం. సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి పెరుగుతున్న నేపథ్యంలో నిల్వ సామర్థ్యం, గ్రిడ్ సమతుల్యత, ప్రసార వ్యవస్థలను బలోపేతం చేయాలి. డేటా సెంటర్లు తమ విద్యుత్ అవసరాల్లో కొంత భాగాన్ని నేరుగా స్వచ్ఛమైన ఇంధన వనరులతో అనుసంధానించుకునే విధానాలకు ప్రోత్సాహం ఇవ్వాలి.

డిజిటల్ భారత్‌కు డేటా ఎంత అవసరమో, డేటాకు విద్యుత్--నీరు అంతే అవసరం. ఒకదానిని వేగంగా పెంచి మరొకదాన్ని నిర్లక్ష్యం చేస్తే అభివృద్ధి అసమతుల్యమవుతుంది.

రేపటి పోటీ కేవలం ఎవరి దగ్గర ఎక్కువ డేటా ఉందన్నదానిపై ఉండదు. ఎవరు తక్కువ వనరులతో ఎక్కువ డిజిటల్ విలువను సృష్టించగలరో వారిదే ఆధిపత్యం.అందుకే భారత డిజిటల్ ఆర్థిక వ్యవస్థ తదుపరి దశకు మార్గదర్శక సూత్రం ఒక్కటే కావాలి---

"డిజిటల్ వృద్ధి వేగంగా ఉండాలి.. కానీ విద్యుత్, నీటి వినియోగం బాధ్యతాయుతంగా ఉండాలి."

అప్పుడే డిజిటల్ విప్లవం కేవలం సాంకేతిక విజయంగా కాకుండా సుస్థిరమైన ఆర్థిక ప్రగతికి నమూనాగా నిలుస్తుంది.

## దీపం జ్యోతి పరబ్రహ్మ

దీప జ్యోతః పరబ్రహ్మ – దీపం జ్యోతః జనార్దనః
దీపు హరతుమే పాపం – దీపజ్యోతి నమస్తుతే..!!

మానవ జీవన చక్రంలో ఏ కార్యం ఆరంభించిన ఈ విధంగా శ్లోకం చదువుకొని దీపాన్ని వెలిగిస్తే ఆ కార్యం సత్ ఫలితాన్ని ఇస్తుంది అని మన విశ్వాసం దీపం అనగా వెలిగే బ్రహ్మ ఈ వెలుగే విష్ణువు పాపాలన్నీ పోగొట్టే సాధనం దీపము.

దీపం లేని ఇల్లు దైవం లేని గుడి ఉండవు అని మన సంస్కృతి మనకు చెప్పిన మాట దీపాన్ని మన ఇంట్లో ఉంచడం అంటే చీకటిపోయి వెలుగు రావడం కాదు మనసులో ఉన్న అజ్ఞాన అంధకారం పోగొట్టే వెలుగు దీపము.

శుభం కరోతి కళ్యాణం – ఆరోగ్యం ధన సంపద
శత్రు బుద్ధి వినాశయ – దీపజ్యోతి నమోస్తుతే..!!

ఈ శ్లోకం చదువుకుంటూ నమస్కరిస్తూ ప్రతినిత్యం మన గృహములలో దీపాన్ని ఉంచితే మంచి శుభం, ఆరోగ్యం, ధనం,లాభం,ఐశ్వర్యం, మంచి జీవనం లభిస్తుంది. శత్రు పీడ తొలగిపోతుంది. దీపాన్ని వెలిగించే సమయాలు ముఖ్యంగా రెండు సమయాలు ఉన్నాయి. వేకువ జామున పూజ మందిరంలో వెలిగించే దీపం. సాయం సంధ్య సమయంలో పూజా మందిరం లో వెలిగించే దీపం. తులసి కోట దగ్గర కూడా దీపాన్ని ఉంచడం చాలా శ్రేయస్కరం. ఏ ఇంటిలో అయితే ఇల్లాలు నిత్య దీపారాధన చేసుకుంటుందో ఆ ఇంటిలో ఉన్న దారిద్యం, దోషాలు అన్ని పటాపంచలై నశిస్తాయి.

### దీపం రకాలు - ఏ ఏ పదార్థాలతో దీపారాధన చేస్తే ఏ ఏ ఫలితాలు ఇస్తాయి :-


ఇల్లాలు గృహము లో వివిధ రకాలైన పదార్థములతో దీపారాధన చేస్తూ ఉంటుంది. ఏ పదార్థాలతో అయితే ఎటువంటి విధంగా ఏ ఫలితం లభిస్తుందో మన సంస్కృతి మనకు నేర్పుతున్న విషయం.

1. ఆవు నేతితో దీపం :- అత్యంత పవిత్రమైన గోవు యొక్క నేతితో దీపాన్ని ఉంచడం అనేది ఉత్తమ ఉత్తమమైన ఫలితాన్ని ఇస్తుంది ఆ దీపం నుండి వచ్చే పొగకు ఇంట్లో ఏ భయాలు ఎటువంటి క్లిష్ట పరిస్థితులు రావు.సాక్షాత్తు లక్ష్మీదేవి ఇంట్లో కొలువు తీరుతుంది.
2. తిల తైల దీపం:- శని దోషం ఉన్నవారు రుణ బాధలు ఉన్నవారు ఈ తైల దీపాన్ని గృహంలో పూజ మందిరంలో ఉంచితే బాధలన్నీ పోతాయి. కాలభైరవుడికి శని భగవానుడికి ఈ దీపం ఎంతో ప్రీతి.
3. నారికేళ తైల దీపం :- గణపతికి ప్రీతికరమైన జీవితాన్ని గృహంలో పూజ మందిరంలో ఉంచితే వివాహం కాని వారికి కుజ దోషాలు పోయి గురు అనుగ్రహం తో మంచి వివాహం జరుగుతుంది.
4. ఆముద దీపం:- ఆముదంతో గాని దీపారాధన చేస్తే కుటుంబ కలహాలు పోయి భార్యాభర్తల అన్యోన్య దాంపత్య జీవనాన్ని గడుపుతారు.
5. ఇప్ప తైలదీప:- ఎంతో చాలా అరుదు గా దీపారాధన చేస్తారు. శత్రు భయాలు తొలగి పోతాయి.

గృహములో ఎటువంటి తైలంతో దీపారాధన చేసిన దాని యొక్క అంతరాలోచన అంతర్భావన ఒక్కటే...

"అజ్ఞానమనే చీకటి నుండి విజ్ఞానం అనే వెలుగులోకి నడిపించడం".

దీపం చిన్నదైనా దాని వెలుగు గొప్పది మన ఆలోచన చిన్నదైనా ఫలితం గొప్పగా ఉండాలి.




రచన.. ఏ బాల సౌజన్యకుమారి
తెలుగు ఆచార్యులు ప్రవచనకర్త,
ఆధ్యాత్మికవేత్త నంది అవార్డు గ్రహీత

# శర్వాణి విద్యాలయలో ఘనంగా 'గిడుగు' జయంతి వేడుకలు

**అరసవల్లి కూడలి (జయ జయహే)**



అరసవిల్లి రోడ్డులో గల శర్వాణి విద్యాలయలో మాతృభాషా దినోత్సవ వేడుకలను సంస్థ వ్యవస్థాపకులు అంధవరపు సూరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష గ్రాంధిక రూపంలో ఉండి పండితులకు, విద్వాంసులకు మాత్రమే అర్ధమయ్యే రీతిలో ఉండగా పామర జనానికి సైతం సులభంగా అర్ధమయ్యేలా వ్యావహారిక రూపాన్నిచ్చిన వ్యవహారిక భాషోద్యమ పితామహుడు స్వర్గీయ గిడుగు వెంకట రామమూర్తి అన్నారు. శ్రీకాకుళం జిల్లా శ్రీముఖలింగం దగ్గరలోని పర్వతాలపేట గ్రామం లో 1863లో జన్మించిన రామమూర్తి పంతులు బహుభాషా కోవిదుడే గాక గొప్ప చరిత్రకారుడని గుర్తు చేశారు. గిరిపుత్రుల సవర భాష కు వ్యాకరణాన్ని, సవర- ఆంగ్ల శబ్దకోశాన్ని నిర్మించిన భాషాశాస్త్రవేత్త గిడుగు రామమూర్తి అన్నారు. పాశ్చాత్య అభిరుచి, తేనెలొలికే కమ్మని తెలుగు భాషను, సంస్కృతిని వెనక్కు నెట్టేయడం భాషాభిమానం గలవారికి భాషాసంరక్షణ బాధ్యతను, అవసరాన్ని గుర్తు చేస్తుందని సూరిబాబు అన్నారు. కరస్పాండెంట్ అందవరపు ఆంజనేయులు మాట్లాడుతూ సంస్థ స్థాపన నుండి భాషా దినోత్సవాలను జరిపించడమనే సాంప్రదాయాన్ని శర్వాణి కొనసాగిస్తుందన్నారు. రేపటి తరానికి నిన్నటి చరిత్రను, గతకాల వైభవాన్ని అందించాలని, అర్ధమయ్యేలా చెప్పాలనే సదాశయంతోనే శర్వాణి విద్యాలయ నిరంతరం ఈ ప్రయత్నాన్ని కొనసాగిస్తుందన్నారు. గతంలో గిడుగు జయంతి రోజున గిడుగువారి పుట్టినింటిని విద్యార్థులకు క్షేత్రపర్యటన ద్వారా అందించి వారి జీవితాల్లో చెరుగని మధురానుభూతినందించామని గుర్తు చేశారు. హెడ్ మిస్ట్రెస్ డాక్టర్.కె.రేఖ మాట్లాడుతూ సిక్కోలు భాషాశైలిని, యాసను అవహేళన చేసే కొందరు అదే సిక్కోలు ముద్దుబిడ్డ గిడుగు, భాషా పునర్నిర్మాణం కోసం తన యావత్ జీవితాన్ని ధారపోసారన్న విషయాన్ని మరువకూడదన్నారు. పరభాషా పరిజ్ఞానం మంచిదే అయినప్పటికీ మాతృభాషను, స్వసంస్కృతినీ మర్చిపోతే చరిత్రహీనులుగా మిగిలిపోతామన్నారు. తెలుగుజాతి ఉన్నంతవరకు గిడుగు రామమూర్తి పంతులు చిరస్మరణీయునిగా నిలుస్తారని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ల వినియోగం పెరగడంతో భాషా నైపుణ్యాలు తగ్గుతున్నాయని, కనుక దీనిపట్ల జాగరూకత వహించి, భాషాభిమానం పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఆలపించిన గిడుగు గౌరవ గీతి, తెలుగు భాష పై గేయం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. తెలుగు భాషా నైపుణ్యాలను మదిస్తూ నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెలుగు భాషోపాధ్యాయులు మాలతి, సత్యనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఒలింపిక్ హాకీ క్రీడాకారుడు ధ్యాన్సంద్ జన్మదిన వేడుకలు

**అనకాపల్లి (జయ జయహే)**

అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్ మరియు నెహ్రూ యువ కేంద్రం సహకారంతో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఒలింపిక్ హాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ జన్మదినోత్సవ సందర్భంగా ఏ. ఎం. ఏ. ఎల్ కళాశాల ప్రగణంలో మన భారతదేశానికి మొట్టమొదటి ఒలింపిక్ హాకీ కీ మూడుసార్లు గోల్డ్ మెడల్ సాధించిన హాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ 121,వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం విద్యార్థిని విద్యార్థులకు జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని సుమారు 500 మంది క్రీడాకారులు వివిధ ఆట పోటీలలో , వాలీబాల్, క్రికెట్, అథ్లెక్స్, షార్ట్ ఫుట్, కబ్బాడి, పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు, సర్టిఫికెట్, మెడల్స్, ప్రతి టీమ్ కెప్టెన్ కీ షీల్డ్ అందజేయడం జరిగింది. సూపర్డెంట్ పి. అనురాధ, వైస్ ప్రిన్సిపల్, డ్రిల్ మాస్టర్ స్వామినాయుడు మాస్టర్, లెక్చరర్స్ హరినాథ్, నాయుడు, సుధాకర్, మరియు ఆధ్యాపకులు, అబ్దుల్ కలాం సేవా సంఘం సోషల్ మీడియా ఆడారి పవన్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## పదవ తరగతి ప్రతిభావంతురాలికి బలిజ సేవా ఫౌండేషన్ ఆర్థిక సాయం

**నాయుడుపేట,ఆగస్టు29, జయజయహే:**

నాయుడుపేట టౌన్‌లో నివసిస్తున్న కళ్యాణం శ్రీనివాసులు కుమార్తె సంజన పదవ తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 558 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరచగా,ఆమెను బలిజ సేవా ఫౌండేషన్ నాయకులు అభినందించారు.ఆమె ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువు నిమిత్తం బలిజ సేవా ఫౌండేషన్ (బీఎస్ఎఫ్) కార్యవర్గ సభ్యుడు,నాయుడుపేట బలిజ సంఘం అధ్యక్షుడు పగడాల శివ ప్రదీప్,హంస పృథ్విచందు శనివారం సంజన నివాసానికి వెళ్లి రూ.10,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ అధికారి తాటిపర్తి ముకుంద కాళీచరణ్,యోగానంద ఇన్‌స్టిట్యూషన్ కరస్పాండెంట్ తాటిపర్తి ఉమామహేశ్వరి,వక్కలక్కుల సునీతమ్మ,బారు హరి తదితరులు పాల్గొన్నారు.




## ప్రజారోగ్య పరిరక్షణలో నాణ్యమైన ఔషధాల పాత్ర కీలకం

**తిరుపతి,ఆగస్టు 29, జయ జయహే**

తిరుపతి ప్రజారోగ్య పరిరక్షణలో నాణ్యమైన మందులు, విశ్వసనీయమైన వైద్య సేవలు ఎంతో కీలకమని తుడా ఛైర్మన్, టీటీడీ ఎక్స్అఫీషియో మెంబర్, టీడీపీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు.తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన 'మన ఆరోగ్య ఫార్మసీ' నూతన శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఫార్మసీని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఔషధాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, విశ్వసనీయమైన సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఆధునిక సౌకర్యాలతో పాటు నిపుణులైన ఫార్మసిస్టుల సేవలను అందిస్తూ 'మన ఆరోగ్య ఫార్మసీ' ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.సేవా భావంతో కూడిన నాణ్యమైన వైద్య సేవల ద్వారా ప్రజల నమ్మకాన్ని చూరగొనాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఫార్మసీ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టైక్వాండోలో కాంస్య పతకం సాధించిన తేజో మారుతి ప్రసాద్

**శ్రీకాళహస్తి,ఆగస్టు 29,జయ జయహే**

శ్రీకాళహస్తి శ్రీకాళహస్తిలోని ఎంజీఎం జూనియర్ కళాశాల సీఈసీ విద్యార్థి పీఎంకే. తేజో మారుతి ప్రసాద్ టైక్వాండోలో కాంస్య పతకం సాధించి కళాశాలకు పేరు తీసుకొచ్చాడు. ఆగస్టు 21, 22, 23 తేదీల్లో శ్రీకాకుళంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో పాల్గొని ఈ ఘనత సాధించాడు.ఈ సందర్భంగా ఎంజీఎం ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య మాట్లాడుతూ తమ విద్యాసంస్థల్లో చదువుతో పాటు క్రీడలకు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. తేజో మారుతి ప్రసాద్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.ఎస్. రత్నం తదితరులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.






## టెక్కలిలో రాజా రాణి ఎక్స్ప్రెస్ నిలపాలి

### రైల్వే అధికారులకు బిజెపి నాయకుల వినతి

**టెక్కలి ఆగస్టు 29 జయ జయహే**

శ్రీకాకుళం జిల్లా టెక్కలి డివిజనల్ కేంద్రమైన టెక్కలి రైల్వే స్టేషన్ లో రాజా రాణి ఎక్స్ప్రెస్ ను నిలుపు చేయాలని స్థానిక భారతీయ జనతా పార్టీ ప్రతినిధులు రైల్వే అధికారికి వినతి పత్రం అందజేశారు. టెక్కలిలో రాజారాణి ఎక్స్ప్రెస్ హాల్ట్ కనిపించడం వల్ల ఈ ప్రాంతంలోని ఐదు మండలాల ప్రయాణికులకు రవాణా అవసరాలు వైద్య వ్యాపార విద్య ఉద్యోగ సంబంధిత ముఖ్య అవసరాలు తీరుతాయని టెక్కలి మండలం బిజెపి అధ్యక్షులు జార్జాన రామ్ జీ తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు రాజా రాణి ఎక్స్ప్రెస్ హాల్ట్ వల్ల ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు ఈ కార్యక్రమంలో బిజెపి యువజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరి నరేంద్ర , యువమోర్చా ప్రతినిధి ధూపాన రాజ్ కుమార్, జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ చిట్టి బా రికి లింగరాజు, సోషల్ మీడియా ప్రతినిధి అరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించిన టీడీపీ

**బుచ్చినాయుడు కండ్రిగ,ఆగస్టు 29,జయ జయహే**

బుచ్చినాయుడు కండ్రిగ: కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి ప్రచారం బుచ్చినాయుడుకండ్రిగ మండలంలోని నెలవాయి, వేణుగోపాలపురం పంచాయతీల్లో ఉత్సాహంగా సాగింది.ఈ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గ పార్టీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పేదలు, మహిళలు, రైతులు, యువతతో పాటు అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు.ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై వారి అభిప్రాయాలను సేకరించారు. పార్టీ శ్రేణులు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు చెంచు రామానాయుడు, తిరుపతి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కందేరి కార్తీక్ చౌదరి, క్లస్టర్ ఇన్‌చార్జి ముని చంద్రనాయుడు, రవినాయుడు, మధునాయుడు, మనోహర్ నాయుడు, మునిరాజా, కాటూరు శీనయ్య, తండా రమేష్, ఐటీడీపీ విజయ్, మునెయ్య, రాజేంద్రనాయుడు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

### రేణిగుంటలో పోలీసుల అవగాహన కార్యక్రమం

**రేణిగుంట,ఆగస్టు 29,జయ జయహే**

రేణిగుంట: గంజాయి, మాదకద్రవ్యాల వినియోగానికి యువత దూరంగా ఉండాలని రేణిగుంట పోలీసులు అవగాహన కల్పించారు. డీఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో, సీఐ జయచంద్ర ఆధ్వర్యంలో ఎస్ఐ శ్రీనివాసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువతకు గంజాయి, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం ఆరోగ్యం, కుటుంబ జీవితం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని అధికారులు తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.గంజాయి విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానికులు, యువత పాల్గొన్నారు.



## ఇంటింటికీ తెలుగుదేశం.. ఇంటింటికీ మీ బొజ్జల

### ప్రజల వద్దకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన

**శ్రీకాళహస్తి, ఆగస్టు 29, జయ జయహే,**

స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు 32వ వార్డు 106వ బూత్ పరిధిలో "ఇంటింటికీ తెలుగుదేశం.. ఇంటింటికీ మీ బొజ్జల" కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రజలకు ఎంతవరకు చేరుతున్నాయి, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలపై ఇంటింటికీ వెళ్లి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం అనేక అదనపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని వివరించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వారి సమస్యలను కూడా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ కంటా రమేష్, పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్, 32వ వార్డు ఇన్‌చార్జ్ పోలూరు శ్రీనివాసులురెడ్డి, బూత్ కన్వీనర్ ఎస్.కె. షాబుద్దీన్, మీడియా కోఆర్డినేటర్ పాలవత్తి యశ్వంత్, 32వ వార్డు అధ్యక్షుడు మునిరాజ యాదవ్, రాజారెడ్డి, రాకేష్‌తో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శ్రమించే తత్వం అలవర్చుకోవాలి

## దృడ సంకల్పం కష్టపడే నైజంతో విజయాలు సాధ్యం

**టెక్కలి ఆగస్టు 29 జయ జయహే**



విద్యార్థులు ఏ రంగం లోనైనా శ్రమించే తత్వం అలవర్చుకుంటే విషయాలు మన సొంతమవుతాయని సి ఐ ఐ ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్మన్ శ్రవణ్ షిప్పింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి సాంబశివరావు స్పష్టం చేశారు. మనం చేసే పనిని గౌరవిస్తూ దృడ సంకల్పం తో సమాజ శ్రేయస్సుకోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.

టెక్కలి ఐతశీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఇండస్ట్రీ అకాడమీయా కనెక్ట్ 2026 సదస్సు లో పలు వారి శ్రామిక రంగాల నిపుణులు పాల్గొని వారి విశేష అనుభవాలను విద్యార్థులకు దిశా నిర్దేశం చేసారు,

ఎలక్ట్రానిక్ సిస్టం ప్రవేట్ లిమిటెడ్ దాసరి రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు, ఎల్ అండ్ టి ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ చీఫ్ డాక్టర్ సి జయ కుమార్ జీవితంలో సమయం చాలా విలువైనదని పరిపూర్ణంగా వినియోగించాలన్నారు,

కె ఎంవి గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కె నారాయణరావు మాట్లాడుతూ మంచి నైపుణ్యాలు నేర్చుకుంటే ఎలక్ట్రానిక్ రంగం ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు, బ్రైట్ ఖాన్ ఆఫీసర్ చింత సోమేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచమంతా కృత్రిమ మేధస్సు వైపు అడుగులు వేసి అభివృద్ధిని సాధిస్తున్నారన్నారు. కళాశాల డైరెక్టర్ వివి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో నాణ్యమైన విద్య ను పరిజ్ఞానాన్ని సంపాదించుకోవాలన్నారు, కళాశాల విద్యార్థులను ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు 50 పా రి శ్రామిక సంస్థలతో ఉపాధి అవకాశాల ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇండస్ట్రీ ఎల్ రిలేషన్ అధికారి బు దుమూరు రాజేష్, కళాశాల చైర్మన్ కే సోమేశ్వరరావు, కార్యదర్శి ఎల్ ఎల్ నాయుడు, కోశాధికారి టీ నాగరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ ఎస్ శ్రీనివాసరావు, ఎం సంతోష్ కుమార్, కళాశాల పాలక అధ్యాపక వర్గం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కళ్యాణపులోవ జలాశయంలో ఆక్రమణలపై అధికారులు స్పందన

**చోడవరం ఆగస్టు 29 జయ జయహే**



చోడవరం నియోజకవర్గంలో ఉన్న ఏకైక ప్రధాన జలాశయం కళ్యాణపులోవ రిజర్వాయర్‌లో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు చేస్తున్న ఆక్రమణలపై అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో చర్యలు ప్రారంభించారు.కళ్యాణపులోవ జలాశయ పరిధిలో జరుగుతున్న ఆక్రమణలపై చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పీవీఎస్ఎన్ రాజు గతంలో స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జలాశయం పరిధిలో జరుగుతున్న ఆక్రమణలకు సంబంధించిన వాస్తవ పరిస్థితులను ప్రజలకు మరియు అధికారులకు తెలియజేసేందుకు డ్రోన్ ద్వారా విజువల్స్ సైతం చిత్రీకరించి, సంబంధిత అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ గారికి అందజేశారు.అయితే ఈ అంశంపై అధికారుల నుంచి తగిన స్థాయిలో స్పందన లేకపోవడం, ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం, అంతేకాకుండా జలాశయానికి సంబంధించిన అధికారిక రికార్డులు తమ వద్ద లేవని కొంతమంది అధికారులు పేర్కొనడం పట్ల పీవీఎస్ఎన్ రాజు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో గతవారం మాడుగులనియోజకవర్గం పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని పీవీఎస్ఎన్ రాజు కలిసి కళ్యాణపులోవ జలాశయంలో జరుగుతున్న ఆక్రమణలపై పూర్తి వివరాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్‌ను తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ మేరకు నిన్న సర్వే, రెవెన్యూ మరియు ఇంజనీరింగ్ శాఖలకు చెందిన అధికారులు కళ్యాణపులోవ జలాశయం పరిధిలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఈ పరిశీలనలో మూడు సర్వే నంబర్ల పరిధిలో జలాశయానికి సంబంధించిన గోర్జ్‌ను మట్టితో కప్పివేసిన విషయాన్ని అధికారులు గుర్తించారు. వెంటనే అక్కడ కప్పివేసిన ప్రాంతాన్ని కొంతమేర తొలగించే చర్యలు చేపట్టారు.జలాశయానికి సంబంధించిన మిగిలిన ఆక్రమణలను కూడా పూర్తిగా గుర్తించి తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు.



# పుష్కరాలకు పటిష్ట క్రౌడ్ మేనేజ్‌మెంట్: కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం: జయ జయహే :ఆగస్టు 29:**

గోదావరి పుష్కరాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉ ంచుకుని మెరుగైన సౌకర్యాలు, సురక్షిత రాకపోకలు, సమర్థవంతమైన క్రౌడ్ మేనేజ్‌మెంట్ కోసం ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.శనివారం జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్‌తో కలిసి కోటిలింగాల ఘాట్, శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం, లూథర్‌గిరి, ఆర్ట్స్ కళాశాల ప్రాంతాలను పరిశీలించి ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఘాట్లు, ఆలయాల వద్ద భక్తుల ప్రవేశం--నిష్క్రమణకు వేర్వేరు మార్గాలు, క్యూలైన్లు, పార్కింగ్, బస్సుల నిర్వహణ, నడక మార్గాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య, భద్రతా ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.పుష్కరాల సమయంలో భక్తులను దశలవారీగా ఘాట్లకు తరలించే విధంగా క్రౌడ్ మేనేజ్‌మెంట్ ప్రణాళికను శాస్త్రీయంగా అమలు చేయాలని, జిల్లా వ్యాప్తంగా ఘాట్లు, దేవాలయాల వద్ద సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ ఘాట్లు, ఆలయాలు, రహదారులు, పార్కింగ్ ప్రాంతాల్లో రద్దీ నియంత్రణకు బ్యారికేడింగ్, ట్రాఫిక్ డైవర్షన్లు, ప్రత్యేక క్యూలైన్లు, ఎంట్రీ--ఎగ్జిట్ మార్గాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అత్యవసర సేవలకు ప్రత్యేక మార్గాలు అందుబాటులో ఉంచుతామని చెప్పారు.పర్యటనలో స్పెషల్ ఆఫీసర్ మహేష్, డీఎస్పీ వై. శ్రీకాంత్, సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్. మూర్తి, ఈఈ (ఆర్ఎంసి ) మదర్సా అలీ, ట్రాఫిక్ సిఐ నబి, వన్‌టౌన్ సిఐ విజయశంకర్, దేవాదాయ, ఆర్ఎంసి , రెవెన్యూ, పోలీస్, ఇంజనీరింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థుల నూతన ఆవిష్కరణల వేదిక ఈ - క్రితి'

## వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్

**విశాఖపట్నం (ఏయూ క్యాంపస్ జయ జయహే)**




విద్యార్థుల నూతన ఆవిష్కరణలకు, సృజనాత్మక వేదికగా ఈ క్రితి నిలుస్తుందని ఏయూ వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో "ఈ-క్రితి --- ×శీ ఢ ాూ× హార్డ్‌వేర్ ఎక్స్‌పో" విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రా యునివర్సిటీ ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ విద్యార్థులు రూపొందించిన సుమారు 19 ×శీ, ాూ× ప్రాజెక్టులను పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ ఈ ఎక్స్‌పో విద్యార్థులకు పరిశ్రమ–విద్యాసంస్థల మధ్య అనుసంధానానికి మంచి వేదికగా నిలిచిందన్నారు. వాస్తవ సమస్యలకు ఉపయోగపడే పూర్తి పనితీరుని కలిగిన నమూనాలుగా ప్రాజెక్టులు రూపకల్పన చేయాలన్నారు. క్యాంపస్‌లో వీధి దీపాల ఆటోమేషన్, వాటర్ ట్యాంక్ మానిటరింగ్ వంటి పైలట్ పరిష్కారాలను రూపొందించాలని సూచించారు.ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ద్వారా ఆవిష్కరణలు , స్టార్టప్ ఆలోచనలను ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులందరికీ కోడింగ్ నైపుణ్యాలు అభ్యసింపజేయాలన్నారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. వెంకట సుబ్బయ్య, గ్లోబల్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ ఇండియా ప్రతినిధులు, విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


# ఆర్ కేనగర్‌లో సంజీవిని లబ్ధిదారులతో సీఎం ముఖాముఖి

**అరకులోయ: ఆగస్టు 29. జయ జయహే**

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వేలి మండలం గన్నెల పంచాయతీ ఆర్.కె. నగర్‌లో నిర్వహించిన సంజీవని కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజీవని కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన ఆరోగ్య రథాలను జెండా ఊపి ప్రారంభించారు. ఆర్.కె. నగర్‌లో సంజీవని లబ్ధిదారులతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహించి, వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గన్నెల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. పీహెచ్‌సీలో సేకరించిన రక్త నమూనాలను డ్రోన్ ద్వారా జీజీహెచ్‌కు తరలించే విధానాన్ని ముఖ్యమంత్రి



ప్రత్యక్షంగా పరిశీలించారు. మారుమూల గిరిజన ప్రాంతాలకు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వేగవంతమైన



వైద్య సేవలను అందించడంలో డ్రోన్ సేవల ప్రాధాన్యతను పరిశీలించారు.



# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా మొక్కలు నాటిన జనసేన నాయకులు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 29, జయ జయహే**

శ్రీకాళహస్తి జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పేట బ్రదర్స్ మిత్రబృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐదు రోజుల జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.వేడుకల్లో భాగంగా తొలిరోజు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం నిర్వహించారు. చిట్టత్తూరు హైస్కూల్ ఆవరణలో జనసేన పార్టీ నాయకులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని నాయకులు తెలిపారు.పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఐదు రోజుల పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నాయకులు వెల్లడించారు. ఇందులో భాగంగా రక్తదాన శిబిరంతో పాటు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, కల్లిపూడి వెంకటేష్, నాగరాజు, రాజేష్ రెడ్డి, మనీ, మహేష్, ఆరీఫ్, నవీన్, దివాకర్, మునిచంద్ర, జానీతో పాటు వీర మహిళ, శ్రీకాళహస్తి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో వెంకటేశ్వర స్వామి ఆలయ కుంభాభిషేకం

**బుచ్చినాయుడు కండ్రిగ,ఆగస్టు 29,జయ జయహే**

బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని కమ్మవారిపాలెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కుంభాభిషేక మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్యవేడు నియోజకవర్గ పార్టీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కూరపాటి శంకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కుంభాభిషేక కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కోరారు. కుంభాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు భక్తుల కోసం నిర్వాహకులు వివిధ ఏర్పాట్లు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, ఆలయ నిర్వాహకులు కూరపాటి శంకర్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు చెంచు రామానాయుడు, తిరుపతి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కందేరి కార్తీక్ చౌదరి, క్లస్టర్ ఇన్‌చార్జి ముని చంద్రనాయుడు, రవినాయుడు, మధునాయుడు, మనోహర్ నాయుడు, మునిరాజా, కాటూరు శీనయ్య, తండా రమేష్, ఐటీడీపీ విజయ్, మునెయ్య, రాజేంద్రనాయుడు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# క్రీడలతో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 29,జయ జయహే**

శ్రీకాళహస్తి విద్యార్థుల్లో పట్టుదల, క్రమశిక్షణ, సాధించాలనే తపన పెంపొందించాలని తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్. కుమార్ అన్నారు. శనివారం శ్రీకాళహస్తిలోని ఆర్‌పీబీఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా విద్యాశాఖ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం--2026, క్రీడా ప్రతిభా అవార్డుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక ఆరోగ్యంతో పాటు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. మేజర్ ధ్యాన్‌చంద్ వంటి క్రీడా దిగ్గజాల స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. మొబైల్ గేమ్స్‌కు దూరంగా ఉండి మైదానాల్లో క్రీడల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులను పాఠశాల స్థాయిలోనే గుర్తించి తగిన శిక్షణ, ప్రోత్సాహం అందించాలని కోరారు.అనంతరం వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి క్రీడాకారులకు డీఈఓ మెడల్స్, షీల్డ్స్, ప్రశంసాపత్రాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ కిషోర్, ఎంఈఓ బాలయ్య, జిల్లా అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి భార్గవి, ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థి క్రీడాకారులు పాల్గొన్నారు.

# రైల్వేలో ఓబీసీలపై కక్ష సాధింపు చర్యలు విడనాడాలి

**- అన్ని జోన్లలో బ్యాక్ లాగ్ ఖాళీలు భర్తీ చేయాలి**

**- ఆల్ ఇండియా ఓబీసీ రైల్వే ఉద్యోగుల సంక్షేమ సంఘాల సమైక్య జాతీయ సమావేశం తీర్మానం**

**సౌత్ కోస్ట్ రైల్వే ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పెదిరెడ్ల రాజశేఖర్**



**విశాఖపట్నం, ఆగస్టు 29, జయ జయహే :**

విశాఖపట్నంలో ఆల్ ఇండియా ఓబీసీ రైల్వే ఉద్యోగుల సంక్షేమ సంఘాల సమైక్య జాతీయ సమావేశం దేశంలోని అన్ని రైల్వే జోన్లలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఆల్ ఇండియా ఓబీసీ రైల్వే ఉ ద్యోగుల సంక్షేమ సంఘాల సమైక్య జాతీయ సమావేశం తీర్మానించింది. సౌత్ కోస్ట్ రైల్వే ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పెదిరెడ్ల రాజశేఖర్ అధ్యక్షతన శనివారం జాతీయ సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం తీర్మానాలను డాక్టర్ రాజశేఖర్ మీడియాకు తెలిపారు. అన్ని రైల్వే జోన్స్ లోనూ భర్తీ చేసే ప్రమోషన్ పోస్టులను ఎస్సీ ఎస్టీలు మాదిరిగానే ఓబీసీ వారికి కూడా ఎగ్జామ్ కోచింగ్ పరిమిషన్ అండ్ ట్రైనింగ్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని కోరుతున్నామన్నారు. రైల్వే ఓబీసీ ఆర్గనైజేషన్ డెవలప్మెంట్ కోసం రైల్వే బోర్డు కల్పించినటువంటి అన్ని ప్రత్యేక వసతులను ఓబీసీ అసోసియేషన్లకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఓబిసి కార్మిక నాయకుల పైన, ఓబిసి కార్మికుల పైన కక్ష సాధింపు చర్యలను విడనాడాలని, అలాంటి సంఘటనలు వచ్చినప్పుడు జనరల్ మేనేజర్ ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని రైల్వే బోర్డు చెప్పిన ఆదేశాలు పాటించాలని కోరారు. రైల్వే ఓబీసీ ఎంప్లాయిస్ పని చేస్తున్న పని స్థలాలలో ప్రత్యేకమైన గ్రీవెన్స్ రిజిస్టర్ను ఏర్పాటు చేసి వాటిలో నమోదు చేసిన ఓబీసీ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కార చర్యలుగా రైల్వే బోర్డ్ ఆదేశాలను సారము చర్యలు చేపట్టే పరిష్కారమయ్యే విధంగా చూడాలని అన్ని జోనల్ రైల్వేస్ ను కోరుతున్నామన్నారు. కొత్త గా ఏర్పడిన సౌత్ కోస్ట్ రైల్వే జోన్ కేంద్ర పరిధిలో రైల్వే రిక్రూట్మెంట్ బోర్డును మరియు రైల్వే రిక్రూట్మెంట్ సెల్ ఏర్పాటు చేయాలన్నారు. సౌత్ కోస్ట్ రైల్వే ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కు రైల్వే బోర్డు ద్వారా అసోసియేషన్‌కు రైల్వేలు కల్పిస్తున్నటువంటి అన్ని సదుపాయాలను తక్షణమే సౌత్ కోస్ట్ రైల్వే నూతనజోన్‌లో కూడా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లో ఉన్న అన్ని జోనల్ రైల్వేస్ సౌత్ కోస్ట్ రైల్వే ఓబీసీ సంఘం ప్యాట్రన్ నరవ రాంబాబు, జనరల్ సెక్రెటరీ జయరాం, ఫైనాన్స్ సెక్రెటరీ నాగరాజు, రమేష్, నర్సింగ్ రావు , ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ సెక్రెటరీ ప్రసాద్ సాహు, నిర్వాహక అధ్యక్షులు చిన్మయి కుమార్ , సౌత్ సెంట్రల్ రైల్వే ఓబీసీ ప్రెసిడెంట్ సతీష్ , ఈస్ట్ సెంట్రల్ రైల్వే ప్రెసిడెంటు దినేష్ శర్మ , జనరల్ సెక్రెటరీ అశ్వినీ కుమార్, ఈస్టర్న్ రైల్వే జనరల్ సెక్రెటరీ అజయ్ యాదవ్, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే అధ్యక్షులు బి. అప్పలనాయుడు, నార్త్ ఫ్రంట్ రైల్వే జనరల్ సెక్రెటరీ బి.పి .రామారావు, ఓబీసీ కార్మిక సంక్షేమ సంఘాల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.



## ముంచంగిపుట్టులో జనసేన పార్టీ మండల బాడీ సమావేశం

**ముంచంగిపుట్టు, జయ జయహే:**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో జనసేన పార్టీ మండల బాడీ సమావేశం మండల అధ్యక్షుడు ఆర్. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై నాయకులు, జనసైనికులతో చర్చించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఆర్. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. రానున్న స్థానిక ఎన్నికల్లో మండల పరిధిలోని 23 పంచాయతీలలో పోటీ చేయనున్న జనసేన పార్టీ సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు సభ్యుల అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందేలా జనసైనికులు కృషి చేయాలని తెలిపారు. పార్టీ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని సూచించారు. అలాగే సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో భారీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు మండల ప్రజలు, జనసైనికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు కే. చందు, మండల ప్రధాన కార్యదర్శులు జె.సతీష్ కుమార్, పి. మురళి, వీర మహిళలు కె. జ్యోతి లక్ష్మి, జి. మణి, కార్యదర్శులు ఎం. సింహాద్రి, బి. సీతారాం, ఎస్. గంగూలీ, పి. నాగేష్, సంయుక్త కార్యదర్శులు ఎస్. ఉమాశంకర్, కళ్యాణ్, గోవిందో పాటు భగత్ రాం, గోపాల్, కిరణ్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రేపే మొదటి పార్లమెంటేరియన్ అప్పికట్ల జోసెఫ్ 30వ వర్ధంతి

**వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి**

**గుంటూరు( జయ జయహే)**



స్వాతంత్ర్య సమరయోధుడిగా, తొలి రాజ్యసభ సభ్యునిగా, శాసన మండలి సభ్యునిగా అణగారిన వర్గాలకు విశిష్టమైన సేవలందించిన స్వర్గీయ అప్పికట్ల జోసెఫ్ 30 వ వర్ధంతి ఈనెల 31వ తేదీ సోమవారం ఉదయం 10:30 గంటలకు గుంటూరు లోని పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలో పూరిగుడిసెలో జన్మించిన అప్పికట్ల జోసెఫ్ అణగారిన వర్గాల అభ్యున్నతికి విద్యను ఆయుధంగా మలిచిన సామాజిక సేవకునిగా ప్రజల మన్నలను పొందినారు. స్వతంత్ర పోరాటంలో జైలు జీవితం అనుభవించినారని, విజయవాడలో పాలకేంద్రం ఏర్పాటులోనూ, విజయవాడ రైల్వే ను వాణిజ్యపరంగా అభివృద్ధి కావడానికి రైల్వే జంక్షన్ గా తీర్చిదిద్దడంలోనూ విశిష్ట కృషి జరిపినారన్నారు. గొప్ప రాజకీయ సామాజిక సంస్కర్త గా పేరు గాంచిన స్వర్గీయ అప్పికట్ల జోసెఫ్ 30 వ వర్ధంతి సభలో ప్రధాన వక్తలుగా అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ పి.వి. రమేష్, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, పూర్వ ప్రథమ వాణిజ్య అధికారి దక్షిణ మధ్య రైల్వే అప్పికట్ల భరత్ భూషణ్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు. అణగారిన వర్గాల అభ్యున్నతిని కాంక్షించే ప్రజాస్వామ్యవాదులు హాజరై సభను జయప్రదం చేయవలసిందిగా జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## సెప్టెంబర్ 1 నుంచి ఉచిత కంప్యూటర్ శిక్షణ

**చోడవరం ఆగస్టు 29 జయ జయహే**



చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న స్కిల్ హబ్ కేంద్రంలో సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చోడవరం నియోజకవర్గ నైపుణ్య అభివృద్ధి సంస్థ కోఆర్డినేటర్ పి శ్రీనివాసరావు శనివారం తెలిపారు. అభ్యర్థులు కనీసం పదవ తరగతి పాసై 18 నుంచి 35 ఏళ్లు బహిష్కరిగా ఉ ండాలన్నారు. మూడు నెలల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని ఆసక్తి కలిగే వారు ఈనెల 30 తేదీలలో కళాశాలలో దరఖాస్తు లు అందజేయరని విజ్ఞప్తి చేశారు.

## మాడుగుల మండలానికి ఆరు ఆర్ ఓ ఆర్ ప్లాంట్ మంజూరు

**మాడుగుల ఆగస్టు 29 జయ జయహే**



అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ నిధుల నుంచి మాడుగుల మండలానికి ఆరు ఆర్ ఓ ఆర్ ప్లాంట్లు మంజూరు చేసినట్టు మండల బిజెపి అధ్యక్షుడు మెల్లిపాక స్వామి శనివారం తెలిపారు. వాటిని మాడుగుల, కేజే పురం, కింతలి, కొండయ్యపాలెం, వొమ్మాలి, ఎం కోడూరు గ్రామాల్లో ఏర్పాటుచేసి ప్రజలకు సురక్షిత మంచినీరు అందించనున్నట్టు తెలిపారు. ఈ సందర్బంగా ఎంపీ సీఎం రమేష్ కి శాసన సభ్యులు బండారు ధన్యవాదాలు తెలిపారు.

## విమల విద్యాలయంలో మదర్ థెరీసా స్మారక సాంస్కృతిక పోటీలు

**అగనంపూడి, ఆగష్టు 29, జయ జయహే**



ఉక్కునగరం విమల విద్యాలయంలో మదర్ థెరిసా స్మారక సాంస్కృతిక పోటీలు ఘనంగా నిర్వహించారు. శ్రేయ చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ ఎస్. సత్యనారాయణ సుశీల దంపతుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీజీఎం, అగనంపూడి సి డబ్ల్యూ సి అధ్యక్షులు యు. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యదశ నుండి సేవాభావం అలవర్చుకోవడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ ,క్విజ్ ,సింగింగ్ కాంపిటీషన్ ,డ్రాయింగ్ కాంపిటీషన్ దేశభక్తి గేయాల పోటీలు, ఎస్సే రైటింగ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనిత మాట్లాడుతూ సురభి ఎస్ సత్యనారాయణ గత 25 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని కొనియాడారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాషా పండితులు బి మధుని క్రీడా దినోత్సవం సందర్భంగా పిడి మాస్టర్ రవిని ఘనంగా సన్మానించారు. అనకాపల్లి పొట్టి శ్రీరాములు ట్రస్ట్ చైర్మన్ పి ఎం ఎల్ మూర్తి మాట్లాడుతూ గ్రామీణ నీటీ పారుదల పథకానికి పొట్టి శ్రీరాములు పేరుమీద అమరజీవి జలధార అని నామకరణ చేయడం పట్ల సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ , మానవ హక్కుల కార్యకర్త ఎస్ సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులు సుశీల ,విజయ్ కుమార్ ,దేవదాస్ జ్యోతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**విజయనగరం (ఆగస్టు 29):(జయ జయహే)**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా, వ్యావహారిక భాషా ఉ ద్యమకర్త గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని విజయనగరంలోని మహాకవి గురజాడ అప్పారావు స్వగృహంలో 'తెలుగు భాషా దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాడ అప్పారావు, గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విజయనగరం జిల్లా చిరంజీవి యువత, మెగా యూత్ ఫోర్స్, అంజనీపుత్ర చిరంజీవి ప్రజా సేవా సంఘం మరియు బ్లడ్ డోనర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు), రాష్ట్ర మెగా యూత్ ఫోర్స్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొయ్యాన లక్ష్మణ్ యాదవ్ ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గేట్ చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ గురాన రాధిక హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాషకు చేసిన సేవలను స్మరించుకున్నారు. నేటి యువత మాతృభాష ప్రాముఖ్యతను గుర్తించి, మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గురజాడ వారసులు గురజాడ వెంకటేశ్వర ప్రసాద్ -- ఇందిరా దంపతులతో పాటు జిల్లాకు చెందిన ప్రముఖ సాహితీవేత్తలు ఎస్.ఎస్.వి.ఆర్.ఎం. రాజు, ఎలిశెట్టి సురేష్ కుమార్, సముద్రాల గురు ప్రసాద్, ఈపు విజయకుమార్, భోగరాజు సూర్యలక్ష్మి, ఏడిద వీర్రాజు, చింతా నాగేశ్వరరావులను గురాన రాధిక చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. సన్మానం పొందిన సాహితీవేత్తలు మాట్లాడుతూ, మన మాతృభాషను కాపాడుకోవడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. గురజాడ నివాసంలో భాషా దినోత్సవాన్ని నిర్వహించి, సాహితీవేత్తలను గౌరవించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ బొబ్బాది చంద్ర నాయుడు, వాకర్స్ క్లబ్ నాయకులు మానేపల్లి దేవి ప్రసాద్ మాస్టారు, జనసేన యువ నాయకులు లోకల్ బాయ్ ప్రసాద్, కారి రాజేష్ బాబు, రౌతు కుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.




## మిద్దె తోటల నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం

**మన ఆరోగ్యం మన చేతల్లోనే**

**ప్రతి ఇంటా కూరగాయలతో వనం మన అవసరం**

**ప్రకృతి ఆధారిత పంటలతో హాయిగా జీవించుదాం: జెవి రత్నం**

**విశాఖపట్నం (జయ జయహే)**


మిద్దె తోటల నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం విశాఖపట్నం జిల్లా ఎండాడ జీవీఎంసీ పార్కులో వనమాలి, సిటిజి, మన కూరగాయల తోట సంస్థలు నిర్వహించిన కూరగాయ మొక్కల పంపిణీ, విత్తనాలు ఇచ్చిపుచ్చుకునే కార్యక్రమం, మహా వృక్షానికి వృక్షాబంధనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎవరి ఇంటి దగ్గర వారే కూరగాయ మొక్కలు పెంచుకోవడం ద్వారా రెండు డిగ్రీల ఉష్ణోగ్రతలు తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. అంతేకాక ఆరోగ్యకరమైన ఆకుకూరలు కూరగాయలు పండించుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని వివరించారు. ఎల్ నినో, సూపర్ ఎల్ నినో నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా జీవించాలని కోరారు. అప్రమత్తంగా ఉండాలన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని వివరించారు. మన ఆరోగ్యం మన చేతల్లోనే ఉందని, ప్రతి ఇంటా కూరగాయలతో వనం మన అవసరం అనె విషయం గ్రహించాలి అన్నారు. ప్రకృతి ఆధారిత పంటలతో హాయిగా జీవించుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనమాలి, సీటిజి, మన కూరగాయలతోట ప్రతినిధులు అత్యధికంగా పాల్గొన్నారు. ఇచ్చిపుచ్చుకునే విధానంలో మొక్కలు పంపిణీ చేసుకున్నారు. గ్రీన్ క్లైమేట్ టీమ్ ఎన్జీవో దేశీయ వంకాయ, పచ్చిమిర్చి , టమాటా ,బంతి నారు పంపిణీ చేశారు. వనమాలి సిటిజి అడ్మిన్ లు జ్యోతి, అరుణ, సరితల ఆదేశానుసారం, ఆ సంస్థ ల ఏరియా ఇన్ చార్జ్ లు కవిత, ఉషలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే విత్తనాల రాఖీ తో వందేళ్ల రావిచెట్టుకు రాఖీ కట్టి వృక్షాబందన్ కార్యక్రమం పెద్ద ఎత్తున మిద్దె తోటల మహిళలు నిర్వహించడం జరిగింది.



## మంగళగిరి జనసేన ఆత్మీయ సమావేశానికి నిడదవోలు నాయకులు

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి :**

మంగళగిరిలో నిర్వహించిన జనసేన పార్టీ ఆత్మీయ సమావేశానికి నిడదవోలు పట్టణ జనసేన నాయకులు రంగా రమేష్ అధ్యక్షతన 2021లో పార్టీ తరఫున నిడదవోలు టౌన్ నుంచి వార్డు సభ్యులుగా పోటీ చేసిన నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, గతంలో పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థుల సేవలు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులు చర్చించారు. పార్టీ కోసం గతంలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. సమావేశంలో జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ పాల్గొని, గతంలో జనసేన పార్టీ తరఫున పోటీ చేసిన ప్రతి ఒక్కరిని ఘనంగా సత్కరించారు. వారికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. నిడదవోలు నుంచి హాజరైన నాయకులు మాట్లాడుతూ.. పార్టీ కోసం గతంలో పోటీ చేసిన వారిని గుర్తించి సత్కరించడం ఎంతో సంతోషంగా ఉందని, జనసేన పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్‌లో మరింత ఉత్సాహంతో పనిచేస్తామని తెలిపారు. నిడదవోలు పట్టణంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలందరినీ సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామని రంగా రమేష్ పేర్కొన్నారు.




## చొప్పా శ్రీనును అభినందించిన నాదెండ్ల మనోహర్

**అచ్చుతాపురం, ఆగష్టు 29, జయ జయహే:**

మంగళగిరిలో శనివారం జరిగిన జనసేన ఆత్మీయ సమావేశంలో అనకాపల్లి జిల్లా జనసేన సహాయక కార్యదర్శి చొప్ప శ్రీనును రాష్ట్ర జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అభినందించారు. అచ్యుతాపురం మండలంలో గతంలో జనసేన తరఫున జడ్పిటిసిగా పోటీ చేసి ప్రస్తుతం పార్టీ జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్న చొప్ప శ్రీనును నాదెండ్ల మనోహర్ అభినందించారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని మనోహర్ సూచించారు. పార్టీని నమ్మి పనిచేసిన వారికి పార్టీ తగిన ప్రాధాన్యం చేస్తుందని గతంలో మాదిరిగా తిరిగి జడ్పిటిసిగా పోటీ చేయడానికి శ్రీను సిద్ధం కావాలని శ్రీనుకు మనోహర్ ఆశీర్వదించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ మరింత బలపడే విధంగా యువత కృషి చేయాలని మనోహర్ సూచించారని, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలలోకి తీసుకువెళ్లి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని చొప్ప శ్రీను స్థానిక విలేకరులకు తెలియజేశారు.

For a pure tomorrow.. జయహే

# పేర్లు మారిస్తే...స్టిక్కర్లు అంటిస్తే పరిపాలన కాదు...!

**- జగన్ చేసిన పనులకు క్రెడిట్ కొట్టేయడం అభివృద్ధి కాదు**

**- దాన్నే క్రెడిట్ చోరీ అంటారు**

**-వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు కేకే రాజు**

**విశాఖపట్నం, ఆగస్టు 29, జయ జయహే :**

అరకు పర్యటనకు శనివారం వచ్చిన సీఎం చంద్రబాబు గిరిజనుల సమస్యలు, వారి సంక్షేమం, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి గురించి మాట్లాడకుండా డైవర్షన్ రాజకీయాలు చేయడం సిగ్గుచేటని వైయస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు కేకే రాజు తీవ్రంగా విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సమాధానం చెప్పలేక చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు. "అరకు ప్రజలు అడుగుతున్నది మతం గురించి కాదు.. తమ జీవితాలకు మీరు చేసిన మేలు ఏమిటో చెప్పాలని. గిరిజనుల అభివృద్ధి గురించి మాట్లాడాల్సిన ముఖ్యమంత్రి మతాల గురించి మాట్లాడటం ఏంటి?" అని ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ తీసుకొచ్చిన ఆరోగ్య కార్యక్రమాలకే 'సంజీవని' ముసుగు తొడిగి చంద్రబాబు కాలం గడుపుతున్నారని పేర్కొన్నారు. వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్, టెలిమెడిసిన్, డిజిటల్ హెల్త్ కార్డులు, జగనన్న ఆరోగ్య సురక్ష, రిఫరల్ ఫాలోఅప్ సేవలు వంటి అనేక కార్యక్రమాలను అమలు చేశామని గుర్తుచేశారు. ఇప్పుడు వాటికి పేర్లు మార్చి, స్టిక్కర్లు మార్చి, కొత్త పేర్లు పెట్టి వాటన్నింటినీ 'సంజీవని' పేరుతో చంద్రబాబు తన ఖాతాలో వేసుకోవడం క్రెడిట్ చోరీ కాదా? అని ప్రశ్నించారు. "జనాలను బతికించేవాళ్లు 'సంజీవని' అని పేరు పెట్టుకుంటే అర్థం ఉంటుంది. జనాలను ఇబ్బందులకు గురిచేసేవాళ్లు 'సంజీవని' అని పేరు పెట్టుకోవడం విడ్డూరంగా ఉంది" అని కేకే రాజు ఎద్దేవా చేశారు. ఒక మాజీ మంత్రి కుటుంబంలోని భార్యాభర్తల వ్యక్తిగత సమస్యను కూడా చంద్రబాబు రాజకీయాలకు వాడుకోవడం అత్యంత నీచమైన చర్య అని కెకె రాజు మండిపడ్డారు. "భార్యాభర్తల వ్యక్తిగత గొడవలను రాజకీయాలకు లాగడం చంద్రబాబు రాజకీయాల స్థాయి ఎంత దిగజారిందో చెబుతోంది. ఆ కుటుంబ సమస్యను మతానికి ముడిపెట్టి వైయస్సార్‌సీపీపై నిందలు వేయడం



మరింత దారుణం" అని అన్నారు. చంద్రబాబుది ఏ మతం? అవకాశవాదమే ఆయన అసలు మతం మతం గురించి చంద్రబాబు మాట్లాడటం హాస్యాస్పదమని కేకే రాజు అన్నారు. "1995 వరకు కాంగ్రెస్, సెక్యులర్ మతం.. 1999 తర్వాత బీజేపీ మతం.. 2004 తర్వాత మళ్లీ సెక్యులర్ మతం.. 2014 తర్వాత బీజేపీ మతం.. 2019 తర్వాత మళ్లీ కాంగ్రెస్ మతం.. 2024 తర్వాత మళ్లీ బీజేపీ మతం. మరి చంద్రబాబుది ఏ మతం?" అని ప్రశ్నించారు. "చంద్రబాబుది ఒక మతం కాదు.. అవకాశవాద మతం. నయవంచన మతం. వెన్నుపోటు రాజకీయాల మతం" అని కేకే రాజు ఘాటుగా వ్యాఖ్యానించారు. "పేర్లు మార్చడం పరిపాలన కాదు. స్టిక్కర్లు మార్చడం సంస్కరణ కాదు. జగన్ చేసిన పనులకు కొత్త పేర్లు పెట్టి క్రెడిట్ తీసుకోవడం అభివృద్ధి కాదు. అరకు ప్రజలు అడుగుతున్నది మతాల గురించి కాదు.. తమకు చంద్రబాబు ప్రభుత్వం చేసిన మేలు ఏమిటన్నదే. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ఎన్ని డైవర్షన్ రాజకీయాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు" అని కేకే రాజు స్పష్టం చేశారు.

# తెలుగును ధ్వంసం చేసే అన్య భాషకు అవకాశం ఇవ్వొద్దు

## తెలుగు దినోత్సవంలో పరవస్తు సూరి

**విశాఖపట్నం, ఆగస్టు 29, జయ జయహే :**

తెలుగుభాషా దినోత్సవం, గిడుగు వారి జయంతి వేడుకలను పురస్కరించుకుని, తెలుగుదండు ఆధ్వర్యంలో మద్దిలపాలెం తెలుగుతల్లి విగ్రహం వద్ద పలువురు.. కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, భాషాభిమానులు "తెలుగుతల్లి"కి నీరాజనాలు సమర్పించారు. "మా తెలుగుతల్లికి మల్లెపూదండ" గీతాన్ని ఆలపించి, నేపాల్ జల ప్రళయంలో అసువులుబాసిన వారందరికీ శ్రద్ధాంజలి ఘటించారు. తెలుగుతల్లికి పుష్పనీరాజనాలు సమర్పించిన తెలుగుదండు అధ్యక్షుడు పరవస్తు సూరి మాట్లాడుతూ మన తెలుగు గడ్డపై..అది ప్రభుత్వ బడైనా,



పైసల బడైనా ప్రాథమిక విద్యాబోధన కచ్చితంగా తెలుగులోనే జరగాలని, అందుకోసం మన రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. మాతృభాష మనుగడ కోసం "ప్రజా ఉద్యమం" జరగకుండా కూటమి ప్రభుత్వం తన మాట నిలబెట్టుకోవాలని, విజయవాడలో జరిగే "తెలుగుభాషా దినోత్సవ వేడుకల" వేదికపై, మన ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగుభాష రక్షణ కోసం గట్టి చర్యలు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పలువురు భాషాభిమానులు మాట్లాడుతూ..తెలుగువారంతా ఇంటా బయటా తెలుగులోనే మాట్లాడుతూ, మన బిడ్డలచేత తెలుగు కథలు, మహనీయుల చరిత్రలతోబాటు, దినపత్రికలు కూడా క్రమం తప్పకుండా చదివిస్తూ.. మాతృభాష ఆవశ్యకతను తెలియజేసి, మన మాతృభాషను భావితరాలకు భద్రంగా అందజేయాలన్నారు. ఆంగ్లభాషకు మనం వ్యతిరేకం కాదు, కానీ మన తెలుగుభాషను ధ్వంసం చేసే అవకాశం ఏ అన్యభాషకు ఇవ్వకూడదు, "మనభాష మనహక్కు..మనభాష మన ఆత్మగౌరవం" అంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో.. రాజమన్నార్, గంగరాజు, ఎవిఎన్ మూర్తి, చిన్న సూరి, అడపా రామకృష్ణ, జాలాది విజయ, లక్ష్మీ భార్గవి, శివజ్యోతి, హేమ, మాధవి, ఆచార్య సూరప్పడు, దేవిశ్రీ, అప్పలరాజు, శ్యామ్ సుందర్, శ్రీబాబు, పరమేశ్వరరావు, అల్లు రమణ, త్రిపుర సుందరి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఆర్‌కేతో వైసీపీ నేతల ఆత్మీయ కలయిక

**విశాఖపట్నం, ఆగస్టు 29, జయ జయహే**

ఉమ్మడి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ సత్తి రామకృష్ణారెడ్డితో ఆ వార్డు వైసీపీ నేతలు ఆత్మీయంగా కలిశారు. ఇటీవల జరిగిన జన్మదిన వేడుకల సందర్భంగా ఆ వార్డు వైసీపీ నేతలు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 26వ వార్డులో వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అవసరమైన సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ 26వ వార్డు అధ్యక్షులు బొడ్డేటి కిరణ్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి భోగవిల్లి గోవిందు, విశాఖ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు కర్రి రామారెడ్డి, తిరుమల అయ్యప్ప సేవా పీఠం సభ్యులు తాడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమృత ఫలం తెలుగు భాష

**పండితరత్న డాక్టర్ కడిమెళ్ళ వరప్రసాద్**





**విశాఖపట్నం, ఆగస్టు 29, జయ జయహే :**

తెలుగు , సంస్కృత భాషలు మన పూర్వ కవులు అందించిన అమృత ఫలాలని గురు సహస్రావధాని, పండితరత్న డాక్టర్ కడిమెళ్ళ వరప్రసాద్ అన్నారు. డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల, సమైక్య భారతి, అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు భాషా సమితి వారి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం జరిగిన తెలుగు భాషా దినోత్సవం(తెలుగు వ్యావహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు గారి జయంతి) ఘనంగా జరిగింది. ఈ సభా కార్యక్రమానికి ముందుగా భాషా శాస్త్ర, విజ్ఞానశాస్త్ర అధ్యాపకులు భువన విజయం లో ఒక ఘట్టాన్ని అతి రమ్యంగా ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాఢమైన గ్రాంథిక భాషలో మాట్లాడటం అందరికీ సాధ్యం కాదని, శభాష్ సకలజన సౌహార్ద్రతకు వ్యావహారిక భాష అవసరం ఉందని గిడుగు రామమూర్తి పంతులు వ్యావహారిక భాషా ఉద్యమ పితామహుడై తెలుగు భాషకు గొడుగై నిలిచాడు అని ఉటంకించారు. గౌరవ అతిథులుగా హాజరైన సమైక్య భారతి అధ్యక్షులు పి.కన్నయ్య , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎస్.కె. చక్రవర్తి సభాధ్యక్షులుగా వ్యవహరించి గిడుగు రామమూర్తి పంతులు జీవన సంగ్రహం వివరించారు. కన్నయ్య మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి, దాని సుస్థిరతకు కృషి చేయవలసిన అవసరం ఉందని, నేటి తరం విద్యార్థులకు తెలుగు భాష మాధుర్యాన్ని రుచి చూపించే ప్రయత్నం చేయాలని అధ్యాపకులకు ఉపదేశించారు. సాంకేతిక కళాశాల ప్రిన్సిపాల్ డా.దీపక్ చౌదరి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.బ్రహ్మానంద రెడ్డి తదితరులు అతిథులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమ వ్యాఖ్యాతగా తెలుగు విభాగాధిపతి డా.పైడిరాజు వ్యవహరించిన సభలో కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.



## మోదకొండమ్మ పండగ సందర్భంగా గణపర్తిలో జిల్లా స్థాయి చెడుగుడు పోటీలు

**మునగపాక, ఆగస్టు 29, జయ జయహే:**

మునగపాక మండలంలోని గణపర్తి గ్రామంలో మోదకొండమ్మ పండుగ సందర్భంగా గణేష్ కబడ్డీ టీం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెడుగుడు పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉత్సవ కమిటీ చైర్మన్ చదరం రమణ, కార్యదర్శి వెంకటరమణ, మాజీ సర్పంచ్ గణేష్ నాయుడు, కర్రి రామనాగేశ్వరరావు, చదరం అప్పలనాయుడు, కర్రి లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ మారిశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## "మాతృభాషను గౌరవించడం మన సంస్కృతి

**తెలుగు భాష వైభవాన్ని స్మరించిన ఉక్కునగరం శ్రీ సత్యసాయి సేవాసమితి సభ్యులు**

**ఉక్కునగరం, ఆగస్టు 29, జయ జయహే :**



గిడుగు వేంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగుభాషా దినోత్సవాన్ని ఉక్కునగరం శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం ఉక్కునగరం తెలుగుతల్లి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఓంకారం, వేదపఠనం, సాయి గాయత్రీ భజనలతో కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. అనంతరం జరిగిన కార్యక్రమంలో తెలుగు భాష చరిత్ర, వైభవం, విశిష్టత, కాలానుగుణంగా చోటుచేసుకున్న మార్పులపై వక్తలు ప్రసంగించారు. ఆంగ్లభాష ప్రభావం పెరిగిన క్రమంలో తెలుగుభాషలో వచ్చిన మార్పులను ప్రస్తావిస్తూ, మాతృభాషను పరిరక్షించడం, గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారు తెలుగుభాష పట్ల చూపిన అపారమైన ప్రేమను వక్తలు ప్రత్యేకంగా గుర్తుచేశారు. అవతార పురుషుడైన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారు తెలుగులోనే ప్రసంగించడం, తెలుగులోనే భజనలు పాడటం, తెలుగులోనే మానవతా విలువలు చాటి చెప్పే బాలవికాస్ శిక్షణ ప్రారంభించడం, తెలుగులోనే రచనలు చేయడం, తెలుగులోనే ఉత్తరాలు రాయడం ద్వారా తెలుగు భాష పట్ల తనకు ఉన్న అపారమైన ప్రేమను చాటిచెప్పారని, తెలుగువారందరికీ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. అలాగే తెలుగుభాష అభివృద్ధికి విశేష కృషి చేసిన సి. పి. బ్రౌన్, రంగాచారి, గిడుగు వేంకట రామమూర్తి అమూల్యమైన సేవలను స్మరించుకున్నారు. ముఖ్యంగా వ్యవహారిక భాషోద్యమానికి గిడుగు వేంకట రామమూర్తి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఉక్కునగరం శ్రీ సత్య సాయి సేవా సమితి సభ్యులు తెలుగు తల్లి వైభవాన్ని, తెలుగు భాషా సంస్కృతిని కీర్తించే ప్రసిద్ధ గేయం శంకరంబాడి సుందరాచారి రచించిన ' మా తెలుగు తల్లికి మల్లెపూదండ' గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి విశాఖ జిల్లా సేవా విభాగం సమన్వయకర్త ఆర్. ఎ. నాయుడు, ఉక్కునగరం శ్రీ సత్య సేవా సమితి కన్వీనర్ సన్యాసి రాజు, కె. ఎస్. ఎన్. రాజు, జి. రామకృష్ణ, రవికుమార్, కె. వి. రమణ, కె. వి. ఎల్. ఎన్. రెడ్డి, వి. కృష్ణ, ప్రకాష్, విందుల వరహాలు, శ్యామ్, రామచంద్రరావు, వేణు తదితరులు పాల్గొన్నారు.



## హరికృష్ణను సత్కరించిన మంత్రి నాదెండ్ల మనోహర్

**అనకాపల్లి జయ జయహే**

రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ ను సత్కరించిన జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ మంత్రి నాదెండ్ల మనోహర్ గారు గత స్థానిక ఎన్నికల్లో 80 డివిజన్ కార్పొరేటర్ గా పోటీ చేసిన రాష్ట్ర గౌరవ కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ ను జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచన మేరకు వీరిని సన్మానించడం జరిగింది మంగళగిరిలో జరిగిన జనసేన ఆత్మీయ సమావేశంలో అనకాపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కొనతాల రామకృష్ణ సమక్షంలో పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా హరికృష్ణ కి ఘనంగా సన్మానం జరిగింది ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు జనసైనికులు అంతా సిద్ధంగా ఉండాలని పార్టీ గెలుపుకు కృషి చేయాలని పార్టీ క్షేత్రస్థాయిల మరింత బలపరిచేందుకు ప్రతి ఒక్కరు కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కొనతాల రామకృష్ణ అనకాపల్లి జనసేన పార్టీ ఇన్చార్జి భీమరశెట్టి రామ్ కి వారి ఆదేశాలలో మేరకు జనసేన పార్టీ బలోపేతనికి కృషి చేస్తానని పేర్కొన్నారు



## విద్యార్థుల సంఖ్య పెంచుతూ కాలానికి అనుగుణంగా బోధన జరగాలి

**చోడవరం ఆగస్టు 29 జయ జయహే**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచుతూ...కాలానికి అనుగుణంగా విద్యాబోధన జరగాలని శిక్షణ తరగతుల రాష్ట్ర పరిశీలకులు రాజ్ కిరణ్ రాధాకృష్ణ చెప్పారు. శనివారం చోడవరంలోజిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల సముదాయ సమావేశాలు చోడవరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం పరిశీలించేందుకు రాష్ట్ర పరిశీలకులు ఉపాధ్యాయుని ఉద్దేశించి పలు సూచనలు చేశారు. చోడవరం,బుచ్చయ్య పేట ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఆంగ్లం,హిందీ ఉపాధ్యాయులు, చోడవరం మండలంలో పని చేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మండల విద్యాశాఖాధికారులు నీలకంఠం,సింహాచలం , పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, పాండురంగారావు ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మొత్తం 130మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.అనకాపల్లి జిల్లా నుంచి మండల పరిశీలకులుగా రాధాక్రిష్ణ (అసిస్టెంట్ స్టేటస్టికల్ ఆఫీసర్), రాజ్ కిరణ్ , స్టేట్ రీసోర్స్ పర్సన్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచవలెనని, ఆధునిక కాలానికి అనుగుణంగా వినూత్న బోధన కు చేయవలెనని,మారిన పాఠ్యపుస్తకాల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వినూత్న ఆలోచనలకు,సందేహాల నివృత్తి కి,బోధన మెరుగుపరుచుకోవడానికి పాఠశాల సముదాయ సమావేశాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు.వీటిని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పాఠశాలల్లో విద్యార్థుల నమోదు,హాజరు పై ప్రత్యేక శ్రద్ధ వహించవలెనని ఉపాధ్యాయులను కోరారు.ఈ సమావేశంలకు రీసోర్స్ పర్సన్ లుగా రాంబాబు,వేదుల లక్ష్మి, నాగరాజు, చిరంజీవి ,ప్రశాంత్,యమ్.వి.లక్ష్మి,విశ్వనాథ్ రాజు,డి.మహేష్ లు వ్యవహరించారు.సి.ఆర్.యమ్.టిలు కె.వి.యమ్.నాయుడు భూలక్ష్మి పాల్గొన్నారు.



## అనర్ధాలు లేని ఆయుర్వేద వైద్యం

**కోటబొమ్మాలి, ఆగస్టు 29**

ఆయుర్వేద వైద్యంలో ఎటువంటి అనర్ధాలు ఉండవని, ఈ ఆయుర్వేద వైద్యం భారతదేశంలో పూర్వకాలం నుంచి వస్తుందని కోటబొమ్మాలి ఆయుర్వేద వైద్యశాల ఎండి డాక్టర్ కే వివేకనందు చెప్పారు. శనివారం కోటబొమ్మాలి మండలం గంగారాశీ గ్రామంలో విశ్రాంత ప్రిన్సిపాల్ పేడాడ రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు వందమంది రోగులకు వివిధ రకాల రోగాలకు తనిఖీలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు పి రాంబాబు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోపరుచుకొని కీళ్ల నొప్పులు , కాళ్లు నొప్పులు వంటి వాటితో బాధపడేవారు తగు తనిఖీలు నిర్వహించుకోవాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, టీ రాంబాబు, గ్రామ పెద్దలు శ్రీధర్, ఎంపీటీసీ అప్పలనాయుడు,మెడికల్ సిబ్బంది బి భాస్కరరావు, ఎం గౌతమి, ఎన్ లలిత తదితరులు పాల్గొన్నారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com